సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

ఆదివారం | 29 జూన్ 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 248
| పేజీలు 8+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, ఆషాఢ మాసం శుక్ల పక్షం చవితి ఉ. 11.50 వరకు, ఆశ్లేష ఉ.9.36 వరకు వర్జ్యం రా.9.56 నుంచి 11.35 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.43 నుంచి 5.34 వరకు

## ఏపీ మహిళలకు ఆగస్టు 15 నుంచి
# ఉచిత బస్సు
## పథకంపై ఏపీ సీఎం చంద్రబాబు కసరత్తు


2 లో

● ఇబ్బందులు తలెత్తకుండా ఆక్యుపెన్సీకి తగ్గట్టు బస్సులు ● ఆర్థికంగా భారమైనా ఆగస్టు 15 నుంచే పథకం అమలు ● ఇకపై ఆర్టీసీలో ప్రవేశ పెట్టేవన్నీ ఈవీ ఏసీ బస్సులే ● అధికారులతో సమీక్ష నిర్వహించిన సీఎం చంద్రబాబు

ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకంలోని మరో పథకం అమలుకు కూటమి ప్రభుత్వం తుది కసరత్తు చేస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఈ ఏడాది ఆగస్ట్ 15 నుంచి కల్పించే అంశంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో అధికారులతో చర్చించారు. పథకం అమలుతో పెరిగే ఆక్యుపెన్సీకి తగ్గట్టు బస్సులు సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని ఇందుకు కొత్త బస్సులు కొనడం గానీ, అవసరమైతే అద్దెకు తీసుకోవడం గానీ చేయాలని సీఎం సూచించారు.

## ప్రపంచ పోలీసు క్రీడలకు
# భారత్ ఆతిథ్యం


6 లో

● గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా జరగనున్న పోటీలు ● కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వెల్లడి

## స్మార్ట్ పోలీసింగ్‌తో
# నేరాలకు అడ్డుకట్ట


2 లో

● సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు తగ్గుముఖం ● ఏపీ హోమ్ మంత్రి అనిత

మహిళల రక్షణకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఆంధ్ర ప్రదేశ్ హోం మంత్రి వంగల పూడి అనిత పేర్కొన్నారు. నేడు శక్తి యాప్ ద్వారా మహిళలకు భద్రత, భరోసా ఇస్తున్నామని ఉద్ఘాటించారు.

## భారత్‌కు 'సామ్యవాదం'
# అవసరం లేదు



● 'లౌకికవాదం' మన సంస్కృతికి మూలం కాదు ● కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

వివరాలు-6లో

## అమెరికా కలలకు
# కొత్త రూట్


6 లో

● ఓ-1 వీసా ప్రవేశ పెట్టిన ట్రంప్ సర్కార్ ● హెచ్-1బీకి ప్రత్యామ్నాయంగా మారిన ఓ-1 వీసా

## తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్ష ఎన్నికలకు
# రంగం సిద్ధం


7 లో

● రెండు తెలుగు రాష్ట్రాలకు ఒకేసారి కొత్త అధ్యక్షులు ● ఏపీ బీజేపీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభం ● జులై 1 నాటికి కొలిక్కి రానున్న అధ్యక్షుల ఎంపిక ● విజయవాడలో షెడ్యూల్ ప్రకటించిన ఎన్నికల అధికారి

## 3 లేయర్లుగా
# తెలంగాణ

● 3 లేయర్లుగా తెలంగాణ రాష్ట్రాన్ని విభజించాలి అని అనుకున్నాం ● రాబోయే 100 రోజుల్లో కోర్ అర్బన్ రీజియన్‌కు ప్రణాళికలు సిద్ధం ● 6 వరుసల ఫ్లైఓవర్ అందుబాటులోకి ● 6 వరుసల ఫ్లై ఓవర్ గచ్చిబౌలి ఇక నో ట్రాఫిక్' ● రూ.182.72 కోట్ల వ్యయంతో ఫ్లైఓవర్ నిర్మాణం ● హైదరాబాద్ అభివృద్ధికి పీజేఆర్ ఎంతగానో కృషి చేశారు ● అందుకే గచ్చిబౌలి ఫ్లైఓవర్‌కు పీజేఆర్ పేరు పెట్టాం ● సీఎం రేవంత్ రెడ్డి

ఆటంకాలను అధిగమించి కంచ గచ్చిబౌలిని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంతడ్డి స్పష్టం చేశారు. అక్కడి భూముల్లో అభివృద్ధి ఆటంకాలు తాత్కాలికమేనని, కంచ గచ్చిబౌలిలో కొత్త కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. పీజేఆర్ ఫ్లైఓవర్ను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం ప్రసంగించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చేందుకు పి.జనార్ధన్రెడ్డి (పీజేఆర్) చేసిన కృషి మరువలేనిది. ఆయన పోరాటాల వల్లే హైదరాబాద్కు కృష్ణా, గోదావరి జలాలు వచ్చాయి. ఎప్పుడు పిలిచినా పలికే పేదల నాయకుడిగా ఎంతో గొప్ప పేరు సంపాదించారు.


7 లో

## మీడియా సంస్థపై దాడి
# అత్యంత గర్హనీయం


2 లో

హైదరాబాద్‌లో 'మహా' న్యూస్ ఛానెల్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఖండించారు. మీడియా సంస్థపై భౌతిక దాడులకు పాల్పడటం అత్యంత గర్హనీయమైన చర్య అని ఒక ప్రకటన విడుదల చేశారు. మీడియా సంస్థలు ప్రసారం చేసే వార్తలు, కథనాలపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే, వాటిని తెలియజేయడానికి నిర్దిష్టమైన, ప్రజాస్వామ్యబద్ధమైన పద్ధతులు ఉంటాయని పవన్ కల్యాణ్ అన్నారు. ఆ మార్గాలను అనుసరించకుండా, నేరుగా కార్యాలయాలపై దాడులకు దిగడం సమంజసం కాదన్నారు.

## అంతరిక్షంలోని శుభాంశు శుక్లాతో
# మాట్లాడిన ప్రధాని



● అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి ప్రవేశించిన తొలి భారతీయుడిగా శుభాంశు శుక్లా ● శుక్లాతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన ప్రధాని నరేంద్ర మోడీ ● భారత మానవసహిత యాత్ర గగన్‌యాన్‌కు ఇది తొలి అడుగు అని పేర్కొన్న ప్రధాని ● అంతరిక్షం నుంచి చూస్తే భూమిపై సరిహద్దులే కనిపించవన్న శుక్లా

# సమాచార శాఖ మంత్రి దృష్టికి జర్నలిస్టుల సమస్యలు

● సానుకూలంగా స్పందించిన మంత్రి పార్థ సారథి ● త్వరలో ప్రమాద భీమా పునరుద్ధరణ ● ఇళ్ల కేటాయింపులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలత

రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ శనివారం రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ కొలుసు పార్థసారధి దృష్టికి తీసుకువెళ్లింది.


2 లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## సింగరేణి ప్రమాద బీమా పథకం
# దేశానికి ఆదర్శం

● సింగరేణి ఉద్యోగి కుటుంబానికి రూ.1.2 కోట్ల ప్రమాద బీమా చెక్కు ● ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు


7 లో

రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు సింగరేణిలో అమలు జరుపుతున్న ఉచిత ప్రమాద బీమా పథకం కింద ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన ఒక కార్మికుని కుటుంబానికి రూ.1.20 కోట్ల బీమా సొమ్ము చెక్కును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అందజేశారు. శనివారం మహాత్మా జ్యోతి రావ్ పూలే ప్రజా భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ చెక్కును మృతి చెందిన రామగుండం- 1 ఏరియాకు చెందిన సపోర్టు మెన్ పెంద్రి రంజిత్ కుమార్ భార్య లతకు అందజేశారు. సింగరేణి కార్మికుడు పెంద్రి రంజిత్ కుమార్కు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో శాలరీ ఖాతా ఉంది. ఇటీవల ఆయన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.

## మహా న్యూస్ ఛానల్‌పై దాడి
# అమానుష చర్య


7 లో

● దాడి వెనుక ఎంత పెద్దవారున్నా చర్యలు తప్పవని హెచ్చరిక ● మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

మహాన్యూస్ ఛానల్ కార్యాలయంపై బిఆర్ఎస్ మూకల దాడిని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇది అమానుష చర్య అని పేర్కొన్నారు.

# వదిలి పెట్టేదే లేదు
## రాజ్యాధికారంలో వాటా మా హక్కు

● బీసీలకు స్థానిక సంస్థల్లో 42 % రిజర్వేషన్లు పెంచిన తరువాతే ఎన్నికలు జరుపాలి ● బీసీ రిజర్వేషన్లపై అన్ని రాజకీయ పార్టీలు తమ విధాన ప్రకటన చేయాలి ● బీసీ వ్యతిరేకులకు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం సమావేశంలో బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య, బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు తదితర నేతలు హాజరు


7 లో

రాజ్యాధికారంలో వాటా బీసీల హక్కు అని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు పెంచిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 42 శాతం పంచిన తర్వాతనే ఎన్నికలు జరపాలి 90 బిసి కుల సంఘాలు 30 బిసి సంఘాల సమావేశం డిమాండ్ చేసింది. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# సంపాదకీయం

editpage@suryaa.com

## వినూత్న వాణిజ్య మార్గాలతో దూసుకుపోతున్న భారత్!

వినూత్న వాణిజ్య మార్గాలతో దూసుకుపోతున్న భారత్!

ప్రపంచవ్యాప్తంగా దేశాలు తమ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకోవడం కోసం ఉచిత వాణిజ్య ఒప్పందాలు (ఎఫ్‌టిఏలు)ను ప్రాధాన్యతగా తీసుకుంటున్న తరుణంలో, భారతదేశం కూడా ఈ దిశగా తన వ్యూహాన్ని మరింత దృఢంగా రూపొందించుకుంటోంది. ఉచిత వాణిజ్య ఒప్పందాల ద్వారా దేశానికి కొత్త మార్కెట్లు లభించడమే కాదు, ఉత్పత్తులు, సేవలకు అంతర్జాతీయ గుర్తింపు పెరుగుతుంది. దీనితోపాటు విదేశీ పెట్టుబడులు, ఆధునిక సాంకేతికత రాక, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ త్వరలో బ్రెజిల్, ఘానా, అర్జెంటీనా, నమీబియా, ట్రినిడాడ్ అండ్ టొబాగో దేశాలకు జరగనున్న పర్యటనలు ఈ విధంగా భారత ఆర్థిక వ్యవస్థకు కొత్త శక్తిని అందించే అవకాశంగా మారనున్నాయి.

ప్రస్తుతం భారత్ ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 13 ప్రధాన ఉచిత వాణిజ్య ఒప్పందాలను అమలు చేస్తోంది. వీటిలో ఆసియా, జపాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి దేశాలతో ఉన్న ఒప్పందాలు ప్రాధాన్యతగలవిగా నిలుస్తున్నాయి. అలాగే యూరోపియన్ యూనియన్, యునైటెడ్ కింగ్‌డమ్, కెనడా వంటి కీలక దేశాలతో ఎఫ్‌టిఏ చర్చలు సాగుతున్నాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న వేళ, భారత్ తన ఉత్పత్తులను, సేవలను అంతర్జాతీయంగా విస్తరించేందుకు ఇది మంచి అవకాశంగా భావించాలి.

బ్రెజిల్ వంటి దేశం భారత్‌కు వ్యవసాయ ఉత్పత్తులు, ఇంధన రంగంలో సహకారం అందించగలదు. ఘానా లో గనుల రంగంలో భారత సంస్థలకు అవకాశాలు ఉన్నాయి. అర్జెంటీనా లిథియం వంటి కీలక ఖనిజాల్లో భాగస్వామ్యం కల్పించగలదు. నమీబియా ఖనిజ సంపదతోపాటు, డిజిటల్ రంగంలో భాగస్వామ్యం పెరిగే అవకాశముంది. ట్రినిడాడ్ అండ్ టొబాగో సహజ వాయు, పెట్రోలియం రంగాల్లో భారత్‌కు అవసరమైన భాగస్వామ్యాన్ని అందించగలదు. ఇవన్నీ కలిసి భారత ఉత్పత్తులు, సేవలకు కొత్త మార్కెట్లు తెరిచి పెడతాయి.

భారతదేశం ప్రస్తుతం ఉచిత వాణిజ్య ఒప్పందాల ద్వారా తన ఎగుమతులను గణనీయంగా పెంచుకుంటోంది. భారత ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న డిమాండ్, గ్లోబల్ సప్లై చైన్‌లో భారత్ స్థానం బలోపేతం అవుతున్నాయి. అలాగే దిగుమతులపై సుంకాలు తగ్గడం వల్ల వినియోగదారులకు ధరల తగ్గుదల ద్వారా లాభం చేకూరుతుంది. టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్, పరిశోధన, అభివృద్ధి, నూతన పెట్టుబడులు వంటి అంశాలు కూడా ఎఫ్‌టిఏల ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్తాయి.

భారత్ ప్రస్తుతం 150-200 దేశాలతో ఉచిత వాణిజ్య ఒప్పందాలపై దృష్టి పెట్టడం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా తన మార్కెట్‌ను విస్తరించుకోవచ్చు. దీనివల్ల ఎగుమతులు పెరగడం ద్వారా విదేశీ మారకం నిల్వలు పెరుగుతాయి. తయారీ రంగం, సేవల రంగం బలపడతాయి. ముఖ్యంగా %మీవీజు%లకు ఇది అద్భుత అవకాశంగా మారుతుంది. వ్యవసాయం, ఐటీ రంగాలు, ఔషధ పరిశ్రమ, ఆటోమొబైల్ రంగాలకు కొత్త దారులు తెరుచుకుంటాయి. ఉపాధి అవకాశాలు లక్షల్లో పెరిగే అవకాశం ఉంది. దీనితోపాటు రూపాయి విలువలో స్థిరత్వం పెరుగుతుంది. అంతర్జాతీయంగా భారత్‌కు ఆర్థిక వ్యూహపరంగా గుర్తింపు పెరుగుతుంది.

ప్రధానమంత్రి మోదీ పర్యటనలు రాజకీయ పరిమితుల్లో కాకుండా, ఆర్థిక ప్రగతికి దోహదం చేసే దిశగా సాగుతున్నాయి. ఈ పర్యటనల ద్వారా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతో పాటు, ఉచిత వాణిజ్య ఒప్పందాల ప్రక్రియ వేగవంతం అవుతుంది. మార్కెట్ ప్రవేశానికి కొత్త అవకాశాలు వస్తాయి. భారత ఉత్పత్తులపై సుంక తగ్గింపులు సాధ్యం అవుతాయి. పారిశ్రామిక పెట్టుబడులకు మద్దతు లభిస్తుంది. ఎం ఎస్ ఎం ఈ లు, స్టార్టప్ లకు అంతర్జాతీయ మార్కెట్లు అందుబాటులోకి వస్తాయి.

ప్రపంచంలో తయారీ కేంద్రంగా భారత్ ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో ఉచిత వాణిజ్య ఒప్పందాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. 2030 నాటికి %వి%1 ట్రిలియన్ ఎగుమతుల లక్ష్యాన్ని సాధించేందుకు ఎఫ్ టి ఏ లు మార్గం చూపుతున్నాయి. సేవల రంగంలో ప్రపంచ నెంబర్ వన్ గా భారత్ ఎదగాలన్న లక్ష్యం కూడా ఇదే వ్యూహంలో భాగం. స్టార్ట్-అప్, ఎం ఎస్ ఎం ఈ లకు అంతర్జాతీయ అవకాశాలు కల్పించేందుకు ఇది ఉత్తమ మార్గం. తయారీ, సేవల రంగాల్లో నూతన అవకాశాలు, టెక్నాలజీ భాగస్వామ్యాలు భారత ఆర్థిక వ్యవస్థను శక్తివంతం చేస్తాయి.

భారతదేశం ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా 20కి పైగా దేశాలతో ఉచిత వాణిజ్య ఒప్పందాల చర్చలు జరుపుతోంది. భవిష్యత్‌లో 150-200 దేశాలతో ఒప్పందాలు ఆచరణలోకి వస్తే , భారత్ అంతర్జాతీయ ఆర్థిక శక్తిగా ఎదగడం అనివార్యం. తయారీ, సేవల రంగాలు, ఎం ఎస్ ఎం ఈ లు, వ్యవసాయం, ఐటీ రంగాలు, ఔషధ పరిశ్రమ వంటి కీలక రంగాలకు ఇది తిరుగులేని అవకాశంగా నిలుస్తుంది. కాబట్టి మోదీ పర్యటనలు రాజకీయ పరిమితుల్లో కాకుండా, ఆర్థిక ప్రగతికి దోహదం చేసే దిశగా మారుతాయి.

ఈ పర్యటనల ప్రాముఖ్యతకు ఒక విశేష కోణం ఉంది. భారత్ అంతర్జాతీయ వాణిజ్యంలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోవాలంటే, ప్రపంచంలోని ప్రతి ఖండంలోనూ ఉన్న దేశాలతో సహకారం అవసరం. ఉచిత వాణిజ్య ఒప్పందాలు కేవలం దిగుమతులు, ఎగుమతులకు మాత్రమే పరిమితం కావు. ఇవి రెండు దేశాల మధ్య పరస్పర అవగాహనను పెంచుతాయి. సాంకేతిక పరిజ్ఞానం, మానవ వనరులు, విద్య, సంస్కృతి, భద్రత వంటి రంగాల్లోనూ సహకారం పెరుగుతుంది. ప్రత్యేకించి, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలతో వాణిజ్య సంబంధాలు బలోపేతం కావడం ద్వారా భారత్ అనేక కీలక ఖనిజాలు, పునరుత్పత్తి శక్తి మూలాలు సులభంగా పొందగలదు. ఇది భారత్ యొక్క జాతీయ భద్రతకు, ఆర్థిక స్థిరత్వానికి అమూల్యంగా మారుతుంది.

ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక దేశాలతో ఉచిత వాణిజ్య ఒప్పందాలు కలిగి ఉ ండే%టవష% దేశాల్లో భారత్ కూడా ఒకటిగా ఎదగాలంటే, ఈ ప్రయాణాలు ప్రధానమైన పాత్ర పోషిస్తాయి. ఈ ఒప్పందాల ద్వారా భారత్ నెమ్మదిగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో తన ప్రభావాన్ని పెంచుకుంటుంది. తయారీ, సేవల రంగాలు గ్లోబల్ స్థాయిలో పోటీ చేయగలుగుతాయి. విదేశీ పెట్టుబడులు పెరిగి దేశ ఆర్థిక వ్యవస్థ మరింత పటిష్టమవుతుంది. రూపాయి స్థిరత్వం బలపడుతుంది. ఉపాధి అవకాశాలు పెరిగి, లక్షలాది మందికి జీవనోపాధి అందుతుంది.

మొత్తంగా, నరేంద్ర మోదీ ఐదు దేశాల పర్యటనలు, ఉచిత వాణిజ్య ఒప్పందాల వ్యూహానికి కొత్త దిశను ఇస్తాయి. ప్రపంచంలోని 150-200 దేశాలతో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసి, భారత్‌ను గ్లోబల్ ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దే ఈ ప్రయత్నాలు రాబోయే దశాబ్దాల్లో భారతదేశానికి ఆర్థిక, వ్యాపార, సాంకేతిక రంగాల్లో విస్తృత ప్రయోజనాలు తీసుకురావడం అనివార్యం. ఈ మార్గంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి. ప్రభుత్వం తీసుకొస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలి. భారత్‌ను ప్రపంచ ఆర్థిక శక్తిగా నిలబెట్టేందుకు ఉచిత వాణిజ్య ఒప్పందాలు ప్రధాన ఆయుధాలుగా నిలవనున్నాయి.

# బిట్ కాయిన్ -భారత్ కి కోహినూర్ లాంటి సంపద!

■ బిట్కాయిన్: భారత ఆర్థిక భవితవ్యానికి నూతన కోహినూర్!
■ బ్రిట్కాయిన్ ద్వారా భారత్కి నూతన ఆర్థిక విప్లవం! ■ అధిక పన్నులకంటే పెట్టుబడికి ప్రోత్సాహమే మార్గం! ■ బిట్కాయిన్తో కొత్త తరం స్టార్టప్లు, ఉపాధికి బలమైన బాట!
■ బిట్కాయిన్: భారత్ గ్లోబల్ ఆర్థిక రంగంలో నిలువాల్సిన కొత్త అస్త్రం!



తేజస్వి
హైదరాబాద్

ప్రపంచ ఆర్థిక రంగం వేగంగా డిజిటలైజేషన్ వైపు దూసుకుపోతున్న వేళ, బిట్కాయిన్ వంటి క్రిప్టో కరెన్సీ ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షిస్తోంది. ఇప్పటి వరకు బిట్కాయిన్ను చాలామంది సాధారణ పెట్టుబడి అవకాశంగా మాత్రమే చూస్తున్నారు. కానీ దీన్ని సరిగ్గా చూస్తే, ఇది కోహినూర్ వజ్రం తరహా అరుదైన ఆర్థిక అవకాశంగా భారతదేశం ఉపయోగించుకోవచ్చు. ప్రపంచ వ్యాప్తంగా ఇది ఎలా విలువ పెంచుకుంటోంది, భారత్ దీనిని ఎలా సద్వినియోగం చేసుకోవాలో, ప్రస్తుత పరిస్థితిలో దీన్ని ఆర్థిక వ్యవస్థకు ఎలా మేలుగా మార్చుకోవాలో సమగ్రంగా అర్థం చేసుకోవాలి.

బిట్కాయిన్ 2008లో సతోషి నకమోటో అనే గుర్తు తెలియని వ్యక్తి పరిచయం చేశాడు. దీని లక్ష్యం కేంద్రీకృత నియంత్రణ లేకుండా డిజిటల్ కరెన్సీని అందించడం. ప్రారంభ దశలో ఇది పూర్తిగా నియంత్రణ లేకుండా, అనార్గనైజ్డ్ గా ఉండేది. దీనిపై అనేక దేశాలకు అనుమానాలు ఉండేవి. భారత్లో కూడా ఇదే పరిస్థితి. చాలామంది దీన్ని మోసాలకు వేదికగా భావించారు. కానీ కాలక్రమేణా ప్రపంచ దేశాలు దీన్ని నమ్మదగిన సాధనంగా భావించాయి.

భారత్లో బిట్కాయిన్ ప్రస్థానాన్ని చూస్తే, ఇది మొదట పూర్తిగా గందరగోళంగా ప్రారంభమైంది. కానీ ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం దీనిపై ట్యాక్స్ విధించడం ద్వారా, ఇది ఒర్గనైజ్డ్ రంగంగా మారుతోంది. కానీ ఆర్గనైజ్డ్ కావడానికి ఇది మాత్రమే కారణం కాదు. ఇప్పుడంటే బిట్కాయిన్తో సంబంధిత ప్రతి వ్యాపారం, వాలెట్ ఓపెన్ చేయడానికి తప్పనిసరిగా కె వై సి (నో యువర్ కస్టమర్ )ప్రక్రియను పూర్తి చేయాల్సి వస్తోంది. ఇది పూర్తిగా వినియోగదారుడి వివరాలను ధృవీకరించడమే కాకుండా, అక్రమ కార్యకలాపాలను నిరోధించేందుకు మద్దతిస్తుంది. దీని ద్వారా బిట్కాయిన్ మార్కెట్ మరింత పారదర్శకంగా, భద్రతగా మారుతోంది.

ఇదే సందర్భంలో మన దేశానికి గుర్తొచ్చే చరిత్ర అంటే, 1991 ఆర్థిక సంస్కరణలు. అప్పట్లో పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ లిబరలైజేషన్ ద్వారా భారత ఆర్థిక వ్యవస్థను ప్రపంచ మార్కెట్కు తెరిచారు. లైసెన్స్ రాజ్ తొలగించి, పరిశ్రమలకు స్వేచ్ఛ ఇచ్చారు. దాని ఫలితంగా భారతీయులకు విదేశీ పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు, ఆర్థిక స్వాతంత్ర్యం లభించాయి. ఇప్పుడు అదే తరహాలో బిట్కాయిన్ను భారత్ గమనించాలి. దీన్ని కోహినూర్ వజ్రానికి సమానంగా చూసే దృష్టిని మనమే తీసుకోవాలి. ఎందుకంటే, ఇది భవిష్యత్తులో ఆర్థిక వ్యవస్థకు కీలకమైన అవకాశాన్ని అందించగలదు. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది భారతీయులు బిట్కాయిన్లో పెట్టుబడులు పెట్టారు. అనేక మంది బిట్కాయిన్ హోల్డర్లు భారత పాస్పోర్ట్ దారులే. వీరు దేశానికి విదేశీ మారకం ప్రవాహాన్ని తీసుకురాగలరు.

ప్రపంచ ఆర్థిక రంగంలో బిట్కాయిన్ ప్రధాన పాత్ర పోషిస్తున్నది రోజురోజుకు స్పష్టమవుతోంది. డిజిటల్ కరెన్సీగా, పెట్టుబడి సాధనంగా మాత్రమే కాకుండా, దేశాల ఆర్థిక స్వాతంత్ర్యానికి, వాణిజ్య వృద్ధికి బిట్కాయిన్ కీలక సాధనంగా మారుతోంది. దీనికి ప్రతిష్ఠాత్మక ఉదాహరణగా ఎల్సల్వడార్ దేశాన్ని చెప్పుకోవచ్చు.

ఎల్సల్వడార్ ప్రపంచంలోనే మొదటిసారిగా బిట్కాయిన్ను లీగల్ టెండర్గా గుర్తించిన దేశం. 2021లో ఈ నిర్ణయం తీసుకున్న వెంటనే, ఆ దేశానికి ప్రపంచవ్యాప్తంగా దృష్టి మళ్లింది. విదేశీ పెట్టుబడులు పెరిగాయి, టూరిజం బాగా అభివృద్ధి చెందింది. అంతేకాక, ఆ దేశ ప్రజలకు డిజిటల్ ఆర్థిక లావాదేవీల సౌలభ్యం పెరిగింది. ప్రపంచ మార్కెట్లో ఆ దేశానికి ప్రత్యేక గుర్తింపు లభించింది. ఇది చిన్న దేశం అయినా సరే, బిట్కాయిన్ను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా తన ఆర్థిక ప్రాభవాన్ని ప్రపంచానికి చాటింది.

ఇప్పుడు ఇదే దారిలో భారత్ నడవాలి. భారత్లో బిట్కాయిన్ ప్రస్తుతానికి పూర్తిగా గణనీయంగా వృద్ధి చెందకపోయినా, దీని ద్వారా దేశానికి భారీ స్థాయిలో ఆర్థిక ప్రయోజనాలు వస్తాయి. ప్రత్యేకించి, భారత్ అనేక దేశాలతో చేస్తున్న ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్లు మరియు ఫారెన్ డైరెక్ట్ ఇన్వెస్ట్మెంట్ ఒప్పందాల్లో బిట్కాయిన్ కీలక అంశంగా తీసుకురావచ్చు.

ప్రపంచ దేశాల మధ్య జరిగే వాణిజ్యంలో డిజిటల్ కరెన్సీల ప్రాముఖ్యత పెరుగుతోంది. భారత్ బిట్కాయిన్ను గుర్తించి, ఎఫ్టీఏలతో పాటు బ్లాక్చెయిన్ టెక్నాలజీ, డిజిటల్ ఆర్థిక సేవలను చర్చకు తెస్తే, భారత కంపెనీలు అంతర్జాతీయంగా మరింత విస్తరించగలవు. విదేశీ పెట్టుబడులు అధికంగా రావచ్చు, టెక్నాలజీ మార్పిడి జరుగుతుంది, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి.

బిట్కాయిన్కు సంబంధించిన లావాదేవీలను కె వై సి ప్రక్రియలతో పారదర్శకంగా నిర్వహించడం వల్ల పెట్టుబడిదారులకు భద్రత కలుగుతుంది. అదే సమయంలో, ప్రభుత్వం అధిక పన్నులు విధించకుండా పెట్టుబడులకు ప్రోత్సాహకర వాతావరణం కల్పిస్తే, బిట్కాయిన్ రంగం దేశ ఆర్థికాభివృద్ధిలో భాగమవుతుంది.

భారత్లో ఇప్పటికే అనేక మంది యువత బిట్కాయిన్లో ఆసక్తి చూపుతున్నారు. వారిని గైడ్ చేసి, ప్రభుత్వం సానుకూల విధానాలు తీసుకొస్తే, బిట్కాయిన్ ద్వారా దేశానికి కోహినూర్ వజ్రం తరహా ఆర్థిక లాభాలు రావచ్చు.

ఎల్సల్వడార్ ఉదాహరణ భారత్కు స్పష్టంగా చూపుతోంది %-% సరైన విధానాలు, పారదర్శకత, పెట్టుబడిదారులకు నమ్మకాన్ని కల్పిస్తే, బిట్కాయిన్ దేశ ఆర్థిక రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తుంది. ఆ మార్గంలో భారత్ వేగంగా అడుగులు వేయాలి. దీనివల్ల డిజిటల్ ఆర్థికతలో భారత్ను ప్రపంచంలో అగ్రస్థానానికి తీసుకురావచ్చు.ఇది సాధ్యమయ్యే స్థితి లోనే, బిట్కాయిన్ను ఎఫ్ టి ఏ , ఎఫ్ డి ఏ ల భాగంగా వినియోగించి, భారత్ తన ఆర్థిక స్వాతంత్ర్యాన్ని, పెట్టుబడి వాతావరణాన్ని, ప్రపంచ దృష్టిలో గౌరవాన్ని మరింత పెంచుకోవచ్చు.

ఎల్సల్వడార్ తర్వాత, బిట్కాయిన్ను స్ట్రాటజిక్ టూల్గా మార్చుకునే ప్రయత్నం చేస్తున్న మరొక దేశం సింగపూర్. సింగపూర్ ఇప్పటికే ప్రపంచంలో అతిపెద్ద ఫైనాన్షియల్ హబ్గా పేరు సంపాదించింది. తాజాగా, క్రిప్టో కరెన్సీ రంగాన్ని క్రమబద్ధీకరించేందుకు, పెట్టుబడిదారులకు న్యాయబద్ధమైన భద్రత కల్పించేందుకు, అక్కడి ప్రభుత్వం ముందడుగులు వేసింది.

సింగపూర్లో బిట్కాయిన్ మారకద్రవ్యంతో పాటు, బ్లాక్చెయిన్ టెక్నాలజీ ఆధారిత స్టార్టప్లకు భారీగా ప్రోత్సాహం అందిస్తోంది. ఫలితంగా ఆ దేశానికి ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీ కంపెనీలు, పెట్టుబడిదారులు వెళ్లిపోతున్నారు. సింగపూర్ ఎఫ్ టి ఏ ల ద్వారా ఇతర దేశాలతో బిట్కాయిన్, డిజిటల్ కరెన్సీ వ్యాపారాన్ని అభివృద్ధి చేస్తోంది.

ఇప్పుడు ఇదే తరహా వ్యూహాన్ని భారత్ కూడా అనుసరించాలి. బిట్కాయిన్ను అంతర్జాతీయ వాణిజ్యంలో భాగస్వామిగా మార్చుకోవడం ద్వారా, ఎఫ్ టి ఏ లు మరింత బలపడతాయి. ఇతర దేశాలకు భారత్ నుంచి డిజిటల్ ఆర్థిక సేవలు, టెక్నాలజీ ఎగుమతి చేసుకోవచ్చు. దీనివల్ల భారత విదేశీ మారకద్రవ్య నిల్వలు పెరుగుతాయి.

ఇదే విధంగా, ఎఫ్ డి ఏ (ఫారెన్ డైరెక్ట్ ఇన్వెస్ట్మెంట్) రంగంలో కూడా బిట్కాయిన్ కీలక పాత్ర పోషించవచ్చు. ఎందుకంటే, బిట్కాయిన్ ద్వారా ప్రపంచ పెట్టుబడిదారులు సులభంగా భారత్లో పెట్టుబడి పెట్టే అవకాశాలు పెరుగుతాయి. బ్యాంకింగ్ పరిమితులు లేకుండా డిజిటల్ కరెన్సీ ద్వారా పెట్టుబడులు కదలిక చేయవచ్చు.అంతర్జాతీయంగా అమెరికా, యూరోప్, జపాన్ వంటి దేశాలు బిట్కాయిన్కు క్రమబద్ధమైన విధానాలను అమలు చేస్తూ, దీన్ని పెట్టుబడి సాధనంగా గుర్తిస్తున్నాయి. భారత్ కూడా అదే దిశగా నడవాలి.

భారత్లో ఎఫ్ టి ఏ లు ఇప్పటికే యూరోపియన్ యూనియన్, బ్రిటన్, ఆస్ట్రేలియా, జపాన్ వంటి దేశాలతో జరుగుతున్నాయి. ఈ ఒప్పందాల్లో బిట్కాయిన్, బ్లాక్చెయిన్ రంగాలను ప్రాధాన్యంగా తీసుకొస్తే, డిజిటల్ ఆర్థిక రంగంలో భారత్ను ప్రపంచ స్థాయిలో నిలబెట్టే అవకాశం ఉంది.

కాబట్టి, బిట్కాయిన్ను ఆర్థిక వనరుగా చూడడమే కాదు, దీన్ని ఎఫ్ టి ఏ ల ద్వారా వాణిజ్యం పెంచేందుకు, ఎఫ్ డి ఏ ల ద్వారా పెట్టుబడులు రాబట్టేందుకు వినియోగించాలి. అప్పుడే భారత ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుంది.ఇదే కాక, భారత యువతకు నూతన ఉద్యోగ అవకాశాలు, డిజిటల్ ఆర్థిక రంగంలో అవకాశాలు విస్తరిస్తాయి. బిట్కాయిన్ సరిగ్గా ఉపయోగించుకుంటే, ఇది దేశానికి నిజమైన కోహినూర్ వజ్రంగా మారుతుంది.

ప్రస్తుతం ప్రభుత్వం 30% ట్యాక్స్ విధించడం వల్ల చాలామంది పెట్టుబడిదారులు వెనక్కు తగ్గుతున్నారు. దీన్ని సరిచేయాలి. బిట్కాయిన్ లావాదేవీలపై అధిక ట్యాక్స్ మళ్లించకుండా, ప్రయోజనకరమైన విధానం తీసుకురావాలి. క్రమబద్ధమైన కె వై సి ప్రక్రియలతో, నియంత్రణతో పాటు పెట్టుబడులకు ప్రోత్సాహం కల్పించాలి. అప్పుడే యువతకు, స్టార్టప్లకు, ఆర్థిక రంగానికి దీని వృద్ధి ఉపయోగపడుతుంది.

ప్రపంచ దేశాలు ఇప్పటికే బిట్కాయిన్పై ట్యాక్స్ విధిస్తున్నా, మితమైన, పెట్టుబడులకు ప్రోత్సాహకరమైన విధానాలు చేపడుతున్నాయి. అమెరికా, యూరప్, సింగపూర్, జపాన్ దేశాలు దీన్ని స్ట్రాటజిక్ ఆస్తిగా భావిస్తున్నాయి. భారత్ కూడా ఇదే దిశగా అడుగులు వేయాలి.

బిట్కాయిన్ తో పాటు, బ్లాక్చెయిన్ టెక్నాలజీ ద్వారా భారత్ ఆర్థిక రంగంలో విప్లవాత్మక మార్పులకు అవకాశం ఉంది. డిజిటల్ కరెన్సీ, స్మార్ట్ కాంట్రాక్టులు, డిజిటల్ ఆస్తులు వంటి రంగాల్లో భారత్ ముందంజ వేసే అవకాశం ఉంది. దీన్ని కోహినూర్ తరహా ఆర్థిక సంపదగా భావించి, ప్రభుత్వ స్థాయిలో ప్రోత్సహించాలి.

దీనికి తోడు, కేంద్ర ప్రభుత్వం బిట్కాయిన్లో పెట్టుబడులను గుర్తించి, లావాదేవీలను పారదర్శకంగా నిర్వహించేందుకు సరైన విధానాలు రూపొందించాలి. అధిక ట్యాక్స్ కంటే, పెట్టుబడులను ప్రోత్సహించే మోడల్ అవసరం. క్రమబద్ధమైన కెవై సి ప్రక్రియలు ఇప్పటికే ఈ రంగాన్ని పారదర్శకంగా మార్చాయి. ఇప్పుడు ట్యాక్స్ విషయంలో కూడా గణనీయమైన మార్పులు చేయాలి. అలాగే, బిట్కాయిన్ లాభాల్లో ఆదాయపు పన్నును పూర్తిగా తొలగించే దిశగా ఆలోచించాలి. అప్పుడే భారత్లో బిట్కాయిన్ వృద్ధి చెందుతుంది. విదేశీ పెట్టుబడులు, టెక్నాలజీ అభివృద్ధి, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

అంతే కాకుండా, బిట్కాయిన్ ద్వారా అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో భారతదేశం తన ప్రాధాన్యతను పెంచుకోవచ్చు. ప్రస్తుతం దేశీయంగా పెద్ద సంఖ్యలో యువత ఆర్థిక అవగాహనతో ముందుకు వస్తున్నారు. వారికి సరైన గైడెన్స్, ప్రోత్సాహం, సురక్షితమైన పెట్టుబడి వాతావరణం కల్పిస్తే, బిట్కాయిన్ ద్వారా భారతదేశానికి భారీ స్థాయిలో విదేశీ మారకద్రవ్య ప్రవాహం జరుగుతుంది. అదే విధంగా, దేశీయంగా బిట్కాయిన్ టెక్నాలజీని వాడుకుని కొత్త కొత్త స్టార్టప్లు, డిజిటల్ ఉత్పత్తులు, ఆర్థిక సేవలు సృష్టించవచ్చు.

ప్రపంచానికి చెందిన ప్రతిష్ఠాత్మక సంస్థలు, పెట్టుబడిదారులు బిట్కాయిన్ను భవిష్యత్తులో కీలక ఆస్తిగా పరిగణిస్తున్నారు. భారత్ కూడా అదే దారిలో నడవాలి. దీనికి అనుకూలమైన విధానాలు రూపొందించాలి. అప్పుడే భారత్ తన ఆర్థిక భద్రతను పెంచుకోవచ్చు. అంతేకాక, కోహినూర్ వజ్రాన్ని దేశానికి తీసుకురావడం సాధ్యం కాకపోయినా, బిట్కాయిన్ తరహా ఆర్థిక వనరు ద్వారా భారత్ గ్లోబల్ ఆర్థిక వ్యవస్థలో పట్టు సాధించవచ్చు.

కాబట్టి, బిట్కాయిన్ను సాధారణ పెట్టుబడి సాధనంగా కాక, దేశ ఆర్థిక భవిష్యత్తును గడిపించగల అవకాశంగా భావించాలి. ఇది కొంతమంది భావిస్తున్నట్టుగా మోసం కాదు, సరైన నియంత్రణ, సరైన విధానాలు ఉంటే, ఇది దేశానికి కోహినూర్ కంటే పెద్ద ఆర్థిక సంపదను అందించగలదు.

# ప్రజాస్వామ్యాన్నినుగ్గు,నుగ్గు చేసిన ఘనులు మీరే!

■ ప్రశ్నిస్తే సంకెళ్లు,ఎదురు తిరిగితే జైళ్ళు అన్న చందం ■ ప్రజాస్వామ్యంలో జనాలనె జీవచ్ఛంగా మార్చిన వైనం
■ గత పాలన కన్నా ఎమర్జెన్సీ ఎంతో మేలని, సర్వత్రా భావించిన వైనం
■ సమయం కోసం వేచి చూసి ఓటుతో రఫాడించిన జనాళి ■ విపక్ష హెూదాకు కూడా పనికి రాని తీరులో ప్రజా తీర్పు ■ తమ విధ్వంసాలే తమని అణగితొక్కాయని నేటికీ తెలుసుకుని జగన్ పరివారం



ప్రసాద్ నీరుకొండ
9849625610

రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, ప్రతిపక్ష నాయకుడు జగన్పై ప్రభుత్వం చేస్తున్న కుట్ర పూరిత నేర వ్యవహారాలపై చర్యలు తీసుకోవాలని,చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని చేస్తున్న అరాచకాలను, అఘాయిత్యాలను అడ్డుకోవాలంటూ రాజ్భవన్ లో గవర్నర్ మహ్మద్ నజీర్ను కలిసి వైసిపి నేతలు ఫిర్యాదు చేయ్యడం,ఏపీలో కూటమి పాలన వచ్చినప్పటి నుంచి జరుగుతున్న అరెస్టులు, అన్యాయాలు, దౌర్జన్యాలు, దోపిడీ చూస్తుంటే అప్పటి ఎమర్జెన్సీ ఎంతో మేలని, అది ప్రకటించిన ఎమర్జెన్సీ, ఇది ప్రకటించని ఎమర్జెన్సీ, ప్రశ్నిస్తే జైలు, మాట్లాడితే కేసు, కాదంటే దాడి, కదిలితే తూటా- ఇదీ నేటి వాస్తవం.

అప్పుడు కారణంతో ఖైదు చేస్తే. ఇపుడు ఆకారణంగా ఖతం చేస్తున్నారు. పాత్రికేయుల కలాలను అధికారంతో శాసిస్తున్నారు.

నవ్వితే 40 కేసులు పెట్టడం ఈ ముఖ్యమంత్రికే సాధ్యం. ఎమర్జెన్సీ కాలంలో యూత్ కాంగ్రెస్ లో ఉన్న చంద్రబాబు నాయుడు నేర్చుకున్న దమన దహన రాజకీయం ఇదేనేమో అని, రాష్ట్రం రావణ కాష్టంగా మారిందని,6 కోట్ల మందిని ఆరు బయటే ఖైదు చేసి చంద్రబాబు ఆనందిస్తున్నట్లుగా ఉంది. ఎమర్జెన్సీ తర్వాత ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ ఏమయిందో గుర్తు చేసుకో అంటూ టిటీడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి అబద్దాల సాక్షిలో వ్యాసం రాయడం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు వుంది. ప్రజాస్వామ్య విలువలకు వస్త్రాపహరణం చేసిన జగన్ రాక్షస మూక ప్రజాస్వామ్యాన్ని కాపాడండి అంటూ నీతులు చెబుతున్నారు. ఒక ఏనుగు,మురికి గుంటలో నుంచి లేచి వచ్చిన పంది ఒక చిన్న వంతెన పై ఎదురు పడ్డాయి.

ఏనుగు పక్కకు తొలగి పందికి దారి ఇచ్చింది. అంతే తనకు ఏనుగు భయపడుతోందని పంది ప్రచారం చేస్తుంది. తన విలువ,తన స్థాయి ఏమిటో తెలుసుకోకుండా దుష్ప్రచారం చేస్తుంది పంది. అట్లాగే రాష్ట్రం లో వైసిపి నాయకులు కూడా వారు చేసిన రాక్షస,బూతుల గలీజ్ రాజకీయం,అణచివేతలు,దాడులు, దౌర్జన్యాలు,అక్రమకేసులతో అప్రజాస్వామికంగా నిరంకుశ రాజ్యం ఎలి,మరో ఎమర్జెన్సీ పాలన చేసి నేడు గురివిందలు సిగ్గుపడే విధంగా వ్యాసాలు రాస్తున్నారు

. జాతరలో పొటేళ్ల తలలు నరికి నట్లు రప్పా,రప్పా నరుకుతామనడం ప్రజాస్వామ్యమా?ఐదేళ్ల ప్రజాస్వామ్యాన్ని నరికి పోగులు పెట్టబట్టే కదా మిమ్మల్ని పీకి కుప్పలు పెట్టి 11 చేతిలో పెట్టింది? ఆనాటి ఎమెర్జెన్సీ ని మించిన నిర్బంధం జగన్ పాలన, జనాన్ని చంపుతామంటూ వేట కత్తులూ,గండ్ర గొడ్డళ్లు పట్టుకొని నరుకుతామంటూ వీరంగాలు వేస్తుంటే మంచిదే కదా అంటూ నరకుడు భాషను సమర్ధించిన వారు ప్రజాస్వాయ్య వాదులా? గత ఐదేళ్ల తమ అప్రజాస్వామిక పాలన ప్రజలు మరిచిపోయారనుకుని తాము ఎంతో పవిత్ర మైన పాలన చేశామని చెప్పుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు జగన్ ముఠా. తాము ఏది చెప్పినా అమాయక ప్రజలు అమాయకంగా నమ్మేస్తారనుకుంటున్నారు. ముఖ్యమంత్రి గా వున్నా చంద్రబాబును సొంత నియోజకవర్గం కుప్పం వెళ్లకుండా అడ్డుకోవడం.తిరుపతి విమానాశ్రయంలో ఎనిమిది గంటలపాటు నిర్బంధించడం, అయ్యన్నపాత్రుడి కుమారుడి పెళ్లికి నర్సీపట్నం వెళుతుంటే విశాఖపట్నంలో చంద్రబాబును అడ్డుకోవడం, అనపర్తి వెళుతుంటే లారీలు అడ్డుపెట్టి చీకట్లో చంద్రబాబును అడ్డుకొని నడిపించడం, ఉండవల్లి నివాసం నుంచి చంద్రబాబు బయటికి రాకుండా గేట్లకు తాళ్లు కట్టడం.

అంగళ్లులో అరాచకం సృష్టించి రాళ్లదాడులు చెయ్యడం,నందిగామలో చంద్రబాబు పై రాళ్లదాడి చెయ్యడం,చంద్రబాబు ఇంటిపై దాడి చేయించడం.

మంగళగిరి తెలుగుదేశం కార్యాలయం పై దాడి చేసి ధ్వంసం చెయ్యడం,హైకోర్టు అనుమతితో న్యాయస్థానం నుంచి దేవస్థానం కార్యక్రమంలో పాల్గొన్న మహిళా రైతుల్ని నెల్లూరు జిల్లాలో కనీసం రోడ్డుపై అన్నము తినకుండా అడ్డుకోవడం, జనవాణి పేరుతో విశాఖపట్నం వెళ్లిన పవన్ కల్యాణ్ను హెూటల్ నుంచి బయటికి రాకుండా అడ్డుకోవడం, ఇప్పటం గ్రామానికి వెళుతుంటే పవన్పై ఆంక్షలు పెట్టడం,హైదరాబాద్ నుంచి వస్తున్నపవన్ కళ్యాణ్ ని రాష్ట్ర సరిహద్దుల్లో రోడ్డుపై కూర్చోబెట్టడం, లోకేష్ యువగళం పాదయాత్రని అడుగడుగునా అడ్డుకొని నానా ఇబ్బందులు పెట్టడం,మూడు మీడియా వ్యవస్థలను అసెంబ్లీకి రాకుండా అడ్డుకోవడం,రెండు మీడియా వ్యవస్థల ప్రసారాలను ఏపీ లో నిలిపి వెయ్యడం, ఎటువంటి తప్పుచేయకుండా అర్ధరాత్రి ప్రతి పక్షనేత చంద్రబాబును 53 రోజులు జైలులో పెట్టి వేధించడం,తెలుగుదేశం నాయకులు,కార్యకర్తల పై అక్రమ కేసులుపెట్టి జైళ్లలో పెట్టడం ఎమెర్జెన్సీ ని మించిన నిర్బంధం కాదా కరుణాకరరెడ్డి?వీటికి సమాధానం చెప్పా గలరా? ప్రశ్నిస్తే సంకెళ్లు,ఎదురు తిరిగితే జైళ్ళు అన్న విధంగా పాలన, జగన్ స్వామ్యంలో జనం జీవచ్ఛం, అధికారాన్ని అడ్డంపెట్టుకుని ప్రజాస్వామ్యం పై రాజకీయ యుద్ధం చేసి ప్రజాస్వామ్యాన్ని హత్యచేసిన హంతకులు జగన్ రెడ్డి,ఆయన ముఠానే,నేడు ప్రజాస్వామ్య హంతకులే ప్రజాస్వామ్యాన్నికాపాడాడండి అంటూ గవర్నర్ ను కలవడంచూసి ప్రజలు,ప్రజాస్వామ్యవాదులు సిగ్గుతో తలదించు కొంటున్నారు.తిరుపతి కొండపై అన్యమత ప్రచారాన్ని ప్రోత్సహించి, ఏడు కొండలను 5 కొండలుగా చిత్రించి,టీటీడీని ప్రైవేట్ లిమిటెడ్ గా మార్చిన నాస్తికుడు కరుణాకర్ రెడ్డి ఇది ప్రకటించని ఎమర్జెన్సీ అని వ్యాసాలు రాయడం ఆయన దివాళా కోరు రాజకీయాలకు నిదర్శనం.

ఆయన ఎన్ని నీతులు చెప్పినా జగన్మోహన్ రెడ్డి ప్రజాస్వామ్య ప్రియుడు అంటే ఎవ్వరూ నమ్మరు. ఐదేళ్ల ప్రజాస్వామ్య విలువలను బహిరంగంగా బలి ఇచ్చిన ఘనులు మీరు.

గత ఐదేళ్ల అనైతికమైన,అప్రజాస్వామిక విధానాలద్వారా ప్రతిపక్షాలను అణగదొక్కి ఆంధ్రప్రదేశ్ అనే సర్వసత్తాక రాజ్యానికి తాను ఒక చక్రవర్తిగా భావిస్తూ ఐదేళ్ల తెలుగుదేశం పార్టీని మట్టు బెట్టే లక్ష్యంతో పాలన సాగించారు.

రాష్ట్రంలో జరిగిన రాజకీయ దాడులు ప్రజాస్వామ్య వాదుల్ని నిచ్చే ష్టులను చేసాయి. జగన్ స్వామ్యంలో జన స్వామ్యం జీవచ్ఛం అయింది. రాజకీయాన్ని భ్రష్టు పట్టించి ప్రజాస్వామ్యాన్నిమేడిపండుగా మార్చిన మీరు ప్రజాస్వామ్య వాదులా? అసలు ప్రజాస్వామ్యం అన్న పదం పలకడానికి అర్హత ఉన్నదా మీకు? చట్ట బద్ద పాలనకు సమాధి కట్టి ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాస్వామ్యం అన్న పదానికి అర్థం లేకుండా చేసారు. ఏ నియంత పాలనలో కనిపించని దౌర్జన్య కాండ ఆంధ్రప్రదేశ్ లో కోన సాగింది .జగన్ పాలనలో హింస రాజ్య విధానంగా మారింది.

రాజ్యాంగ బద్దంగా వ్యవహరించాల్సిన పాలనా యంత్రాంగాన్ని తన స్వార్ధ రాజకీయానికి రాళ్ళైత్తే కూలీలుగా మార్చింది జగన్ పాలనలోఆంధ్రప్రదేశ్ లో, చట్టాలు. లా-అండ్ ఆర్డర్ పూర్తిగా విఫల మయ్యాయి. చట్టం,న్యాయం,ధర్మం, నైతికత,ప్రజాసామ్యం ,రాజ్యాంగం,విలువల తో నాకు సంభందం లేదు.నేను చేసిందే చట్టం,నేను చెప్పిందే న్యాయం, అన్న విధంగా నిరంకుశంగా వ్యవహరించారు.మా నిర్ణయాలు కాదంటే సహించం,రాజ్యాంగం అయినా,ప్రజాస్వామ్యం అయినా,మీడియా అయినా,ప్రతిపక్షాలు అయినా,ప్రజలయినా మా వెనక నడవాల్సిందే.

మాకునచ్చిన విధంగా వ్యవహరించక పోయినా,మాకు అనుకూలంగా తీర్పులు రాకపోయినా సహించేది లేదు అన్న విధంగా వ్యవహరించారు. అధికారానికి ముఠా రాజకీయం జోడించి పులివెందుల ప్యాక్షనిజాన్ని రాష్ట్ర వ్యాప్తం చేసి రాష్ట్రాన్ని రావణ కాష్టం చేశారు. జగన్ కక్ష రాజకీయం జడలు విప్పి నాట్యం చేస్తుంది. జగన్ పాలనలో పోలీస్ స్టేషన్లు వైసీపి కార్యాలయాలుగా మార్చారు.ఆయన పాలనలో హింస రాజ్యవిధానంగా మారింది. దేశవ్యాప్తంగా అంబెద్కర్ రాజ్యాంగం అమలు జరిగితే,ఆంధ్రప్రదేశ్ లో జగన్ రెడ్డి రాజ్యాంగం అమలు జరిగింది.చరిత్ర లో చాలా మంది నియంతలను చూసాం కానీ,జగన్ రెడ్డి రూపంలో సరికొత్త నియంతను చూసాము.

జగన్ తన చుట్టూ ఖాకీ కోట కట్టుకున్నారు. పోలీసుల సాయంతో ప్రజాస్వామ్యం పై ఉక్కుపాదం మోపారు. తనలోని అరాచకత్వాన్ని విశృంఖలంగా ప్రదర్శించారు. ఏపీ లో ప్రజాస్వామ్యం పోలీసు బూటుకాళ్ళ కింద నలిగిపోయింది .బ్రిటీష్ కాలంలోనూ కనీ,విని ఎరుగ నంతటి స్థాయిలో పోలీసుల దుర్మార్గాలు ఇప్పుడు పెచ్చరిల్లి పోయ్యాయి. రాష్ట్రంలో జరిగిన పరిణామాలు చుసిన వారు 21 వ శతాబ్దంలో వున్నామా ?ఆటవిక యుగంలో వున్నామా?కిరాతక పాలనలో వున్నామా?అనుకొన్నారు ప్రజలు. అక్రమ కేసులు,గృహనిర్బ%శీ%దాలు, కక్ష సాధింపులతో జర్మనీలోనాజీల దురాగతాలను కళ్ళకు కట్టారు.ఇండియన్స్ ఫీనల్ కోడ్ %ళి%ఐ పి సి%రి%ని వైసిపి ఫీనల్ కోడ్ గా మార్చారు.

సంకెళ్లు,ఎదురు తిరిగితే జైళ్ళు అన్న విధంగా రాష్ట్రంలో ఎమెర్జెన్సీ విధించినట్లు,కర్ఫ్యూ అమలులో ఉన్నట్లు. 144 సెక్షన్,30 యాక్టు అమలు చేసారు. ప్రతిపక్షాల ప్రజా పోరాటాలను పోలీసులతో అణచి వెయ్యడం వంటివి అన్ని అప్రజాస్వామిక,నిరంకుశ విధానాలే.ప్రభుత్వం మద్దతుతోనే నిర్బంధం ,అణచివేతలు,రౌడీయిజం తారాస్థాయికి చేరాయి .రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా అమలు అవుతుందా అని హైకోర్టు పదే,పదే ప్రశ్నించడం అంటే రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్తితి ఎంత దారుణంగా వుందో జగన్ ముఠా సమాధానం చెప్పాలి.

పౌరహక్కులను, భావ ప్రకటనా స్వేచ్చను కాలరాసి రాష్ట్రంలో అరాచకానికి.అశాంతి కి తెరతీశారు. ప్రజాస్వామ్యాన్ని బహిరంగంగా బలి ఇచ్చిన జగన్ రెడ్డి,ఆయన ముఠా ప్రజాస్వామ్యాన్ని కాపాడండి అంటూ ఎంత గగ్గోలు పెట్టినా,ప్రకటించని ఎమెర్జెన్సీ అంటూ ఎన్ని తప్పుడు వ్యాసాలూ రాసినా మీరు ప్రజాస్వామ్య వాదులు అంటే రాష్ట్ర ప్రజలే కాదు,ప్రపంచ ప్రజలు కూడా నమ్మరని జగన్ రెడ్డి,ఆయన ముఠా గుర్తుపెట్టుకోవాలి.

## ఫ్యాబిండియా 'బ్యూటిఫుల్ ఇంపెర్ఫెక్షన్'తో హస్తకళను ఆదరిస్తోంది

ఫ్యాబిండియా తన తాజా ప్రచారం 'బ్యూటిఫుల్ ఇంపెర్ఫెక్షన్స్' ద్వారా భారతీయ హస్తకళలలో ఉన్న సహజ లోపాల అందాన్ని, మానవ స్పర్శను మరియు నైపుణ్యాన్ని గౌరవిస్తూ వినూత్నంగా ప్రజల ముందుకు వచ్చింది. అజ్రాఖ్, బాగ్రు, డబు వంటి పురాతన ముద్రణ కళలతో తయారైన వస్తువుల్లో ఉన్న స్వల్ప లోపాలను ప్రత్యేకతగా మరియు నమ్మకంగా చూపిస్తూ, ఈ ప్రచారం వినియోగదారుల భావోద్వేగాలను సమర్థవంతంగా కలిపింది. ఈ ప్రచారంలో డీప్ బ్లూస్, మట్టి టోన్లు వంటి శాంతమైన రంగుల పాలెట్ను ఉపయోగించి, దుస్తులు, గృహోపకరణాలు వంటి వివిధ ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చారు. ఈ ప్రచారం ద్వారా ఫ్యాబిండియా హస్తకళల్లోని మానవీయతను, ప్రామాణికతను ప్రధానంగా చాటుతోంది యంత్రాల ప్రాముఖ్యత పెరుగుతున్న ఈ యుగంలో, చేతితో చేసిన ప్రతి వస్తువు వెనుక ఉన్న కళాకారుడి శ్రమను, కళను, ఆత్మను గుర్తించి మనకి చూపిస్తోంది. ప్రతి లోపం ఒక కథను చెబుతుంది, ప్రతి ముద్ర ఒక ప్రత్యేక అనుభూతిని కలిగిస్తుంది. ఈ విధంగా, 'బ్యూటిఫుల్ ఇంపెర్ఫెక్షన్స్' కేవలం వస్త్రాలపై కాదు, మన సంస్కృతిలోకి, మన నైపుణ్య సంపదలోకి మన ప్రేమను తిరిగి తీసుకురావడానికి ఒక మార్గంగా నిలుస్తోంది.



'బ్యూటిఫుల్ ఇంపెర్ఫెక్షన్స్' ప్రచారం ద్వారా ఫ్యాబిండియా దేశంలోని స్థానిక కళాకారులకు వేదికను అందించడమే కాకుండా, వారి జీవనోపాధిని ప్రోత్సహించేందుకు కూడా కట్టుబడి ఉంది. ఈ ప్రచారం వెనుక ఉన్న తాత్వికత ఎ "పరిపూర్ణత లోపంలోనే దాగి ఉంటుంది" అన్న భావన ఎ వినియోగదారులను మనసులోనూ, ఆచరణలోనూ సంప్రదాయ హస్తకళల వైపు మళ్లించే ప్రయత్నం. అందుబాటులో ఉండే ప్రతి ఉత్పత్తి ఒక కథ, ఒక కళాకారుని ప్రయాణాన్ని ప్రతిబింబించేదిగా ఉండడం ద్వారా, ఈ ప్రచారం కొనుగోలును ఒక సామాజిక దౌత్యంగా మార్చుతుంది

## క్లూక్, భారతి సింగ్ ప్రయాణాన్ని పరివర్తనగా జరుపుకోండి



క్లూక్ తన తాజా భారతదేశ ప్రచారాన్ని 'ది బెస్ట్ యు' ప్రారంభించింది, ఇందులో హాస్యనటి భారతి సింగ్ ప్రయాణం ద్వారా స్వీయ-ఆవిష్కరణపై దృష్టి సారించే శక్తివంతమైన కొత్త కథనంలో కనిపిస్తారు. తన సాధారణ హాస్య వ్యక్తిత్వం నుండి దూరంగా, భారతి %భూాఖు% అంతటా ప్రయాణాన్ని ప్రారంభిస్తుంది, ఆమె తనతో తిరిగి కనెక్ట్ అవ్వడానికి సహాయపడే లీనమయ్యే కళ, ప్రకృతి మరియు ప్రతిబింబ క్షణాలను అనుభవిస్తుంది. ప్రచారం యొక్క కేంద్ర సందేశం ప్రయాణం కేవలం గమ్యస్థానాల గురించి కాదుఇది వ్యక్తిగత పరివర్తన మరియు ఆనందం, స్వస్థత మరియు ప్రామాణికతను కనుగొనడం గురించి అని నొక్కి చెబుతుంది.సాంప్రదాయ దృశ్యాల కంటే అర్థవంతమైన అనుభవాలకు ప్రాధాన్యతనిచ్చే మిలీనియల్ మరియు జెన్ %% ప్రయాణికులను లక్ష్యంగా చేసుకుని, ఈ ప్రచారం ప్రజలు ప్రయాణాన్ని ఎలా సంప్రదిస్తారో దానిలో విస్తృత మార్పును ప్రతిబింబిస్తుంది. కథ చెప్పడం, మూడు-భాగాల చలనచిత్ర సిరీస్, క్యూరేటెడ్ వ్యక్తిత్వ క్విజ్ మరియు విస్తృత శ్రేణి బుక్ చేసుకోదగిన అనుభవాల ద్వారా క్లూక్ ఈ ఉద్యమానికి మద్దతు ఇస్తుంది. భారతి సింగ్ వ్యక్తిగత వృద్ధి కథ మరియు భావోద్వేగ ప్రామాణికతతో సమలేఖనం చేయడం ద్వారా, క్లూక్ తనను తాను గమ్యస్థానాలను అందించడమే కాకుండా ఆధునిక అన్వేషకుడికి పరివర్తన మరియు స్వీయ-అనుసంధానాన్ని ప్రేరేపించే ప్రయాణ వేదికగా ఉంచుతుంది.

## హ్యుందాయ్ దేశవ్యాప్తంగా మాన్‌సూన్ వాహన సర్వీస్ క్యాంప్

హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ జూన్ 25 నుండి జూలై 20, 2025 వరకు దేశవ్యాప్తంగా మాన్‌సూన్ సర్వీస్ క్యాంప్‌ను ప్రవేశపెట్టింది, దీని ద్వారా వినియోగదారులకు దాని అన్ని వర్క్‌షాప్‌లలో 70-పాయింట్ల వాహన ఆరోగ్య తనిఖీని అందిస్తోంది. బ్రేక్‌లు, లైట్లు, టైర్లు మరియు ఎలక్ట్రికల్ సిస్టమ్‌ల వివరణాత్మక తనిఖీల ద్వారా వర్షాకాలంలో సురక్షితమైన డ్రైవింగ్‌ను నిర్ధారించడంపై ఈ చొరవ దృష్టి పెడుతుంది. వినియోగదారులు పొడిగించిన వారంటీపై 35% వరకు, మెకానికల్ లేబర్ మరియు బ్యూటిఫికేషన్‌పై 15% మరియు బ్రేక్ ప్యాడ్‌లు, వైపర్ బ్లేడ్‌లు మరియు సన్‌రూఫ్ లూబ్రికేషన్ వంటి ముఖ్యమైన భాగాలు మరియు సేవలపై 10% వరకు తగ్గింపులను పొందవచ్చు.

## తూర్పున ఆర్థిక ప్రచారాన్ని ప్రారంభించిన హెచ్డీఎఫ్సీ లైఫ్




"మీ కుటుంబం యొక్క రేపటి కోసం ప్రణాళిక వేసుకుంటూ ఈరోజు ఆనందించండి" అనే సందేశంతో ఆర్థిక సంసిద్ధత యొక్క ప్రాముఖ్యతను ప్రోత్సహించడానికి హెచ్డీఎఫ్సీలైఫ్ పశ్చిమ బెంగాల్ మరియు ఒడిశాలో ఒక ప్రాంతీయ-నిర్దిష్ట ప్రచారాన్ని ప్రారంభించింది. ప్రముఖ బెంగాలీ నటుడు అబీర్ ఛటర్జీ నటించిన ఈ ప్రచారం ప్రాంతీయ భావాలు మరియు సాంస్కృతిక సూక్ష్మ నైపుణ్యాలను ఉపయోగించుకుంటుంది, సకాలంలో ఆర్థిక ప్రణాళిక ద్వారా కుటుంబ లక్ష్యాలను సాధించాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతుంది. దక్షిణాదిపై దృష్టి సారించిన దాని మునుపటి ప్రయత్నాల విజయంపై ఆధారపడి, హెచ్డీఎఫ్సీలైఫ్ తూర్పు ప్రేక్షకులతో భావోద్వేగపరంగా కనెక్ట్ అవ్వడం మరియు ఆర్థిక స్వాతంత్ర్యం వైపు చర్యను ప్రేరేపించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రచారాన్ని టీవీ, డిజిటల్ మరియు అవుట్డోర్ ప్లాట్ఫామ్లలో విస్తరించారు.

## యమహా ఇండియా గ్రేట్ ప్లేస్ టు వర్క్ సర్టిఫికేషన్

యమహా మోటార్ ఇండియా 2025-2026 సంవత్సరానికి ప్రతిష్టాత్మకమైన గ్రేట్ ప్లేస్ టు వర్క్ సర్టిఫికేషన్‌తో సత్కరించబడింది, ఇది కంపెనీ భారతదేశంలో 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఈ గుర్తింపు యమహా యొక్క సానుకూల, సమ్మిళిత మరియు నమ్మకంతో నడిచే కార్యాలయ సంస్కృతిని నిర్మించడానికి దీర్ఘకాల నిబద్ధతను హైలైట్ చేస్తుంది. ఈ సర్టిఫికేషన్ ప్రత్యక్ష ఉద్యోగుల అభిప్రాయం మరియు విశ్వాసం, న్యాయబద్ధత, గర్వం మరియు స్నేహాన్ని అంచనా వేసే వివరణాత్మక ఆడిట్ ఆధారంగా ఉంటుంది, ఇది యమహా తన శ్రామిక శక్తికి సహాయక మరియు సాధికారత వాతావరణాన్ని పెంపొందించడంలో సాధించిన విజయాన్ని నొక్కి చెబుతుంది.

ఈ విజయంపై మాట్లాడుతూ, యమహా మోటార్ ఇండియా డైరెక్టర్ శ్రీ అట్సుషి నాగషిమా, యమహా యొక్క "కాండో క్రియేటింగ్" లక్ష్యం దాని ఉద్యోగులకు విస్తరించిందని, భాగస్వామ్య ప్రయోజనం మరియు పరస్పర గౌరవంపై దృష్టి సారిస్తుందని నొక్కి చెప్పారు. భారతదేశం ఇప్పుడు ఆర్ అండ్ డి, తయారీ మరియు ఆవిష్కరణలలో యమహా యొక్క ప్రపంచ కార్యకలాపాలకు వ్యూహాత్మక కేంద్రంగా ఉన్నందున, కంపెనీ అధిక-పనితీరు సంస్కృతిని పెంపొందించడానికి అంకితభావంతో ఉంది. ఈ గుర్తింపు యమహా వారసత్వాన్ని జరుపుకోవడమే కాకుండా, ఎంపిక చేసుకున్న యజమానిగా దాని హోదాను బలోపేతం చేస్తుంది, ప్రజలు మరియు సంస్కృతిలో నిరంతర పెట్టుబడిని ప్రేరేపిస్తుంది.

## థమ్స్ అప్ ఎక్స్ఫోర్స్ జీరో షుగర్లో విజయగాథ




థమ్స్ అప్ బ్రాండ్ నుండి వచ్చిన తాజా ఉత్పత్తి ఎక్స్ఫోర్స్, భారతదేశంలో జీరో-షుగర్ బీవరేజ్ విభాగంలో అగ్రస్థానాన్ని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతోంది. అధికారిక విడుదలకు ముందే లక్ష ప్రీ-బుకింగ్స్ నమోదు చేయడం ద్వారా, ఈ కొత్త పానీయం బోల్డ్ రుచి, ఐకానిక్ ఫిజ్, మరియు పూర్తిగా చక్కెరలేని ఫార్ములాతో యువతను ఆకర్షిస్తోంది. "థండర్ ఇన్ ఎ క్యాన్"గా పేరుగాంచిన ఈ డిజైన్ స్టేట్మెంట్, పూర్తి ఉత్సాహంతో జీవించే వారి కోసం రూపొందించబడినదిగా నిలిచింది. కోకాకోలా ఇండియా కేటగిరీ హెడ్ సుమేలి ఛటర్జీ ప్రకారం, ఎక్స్ఫోర్స్ అభివృద్ధి చెందుతున్న జీవనశైలికి అనుగుణంగా, రాజీపడని ధైర్యవంతమైన అనుభవాలను కోరుకునే తరం అభిరుచులకు సరిపోయేలా రూపుదిద్దుకుంది. స్వదేశీ బ్రాండ్గా థమ్స్ అప్ తన వారసత్వాన్ని కొనసాగిస్తూ, వేగంగా ఎదుగుతున్న జీరో-షుగర్ విభాగంలో కూడా ప్రభావాన్ని చూపించేందుకు సిద్ధంగా ఉంది. వినియోగదారుల అభిరుచులపై దృష్టి పెట్టిన ఈ వ్యూహం, నూతన తరం అభిలాషలను తీర్చేందుకు మార్గం చూపుతోంది.థమ్స్ అప్ ఎక్స్ఫోర్స్ మార్కెట్లోకి వచ్చిన తొలినాళ్ల నుంచే డైట్ %డ% లైట్ బీవరేజ్ విభాగంలో ధృడంగా నిలుస్తోంది. "అంతా థండర్ - ఎలాంటి రాజీ కాదు" అనే సందేశాన్ని తీసుకొస్తోంది.

## బైబిట్ ఇండియా బ్లాక్చైన్ టూర్ 2025కు టైటిల్ స్పాన్సర్గా

### భారత వెబ్3 విప్లవానికి బలం చేకూర్చేందుకు ముందడుగు

న్యూఢిల్లీ, భారతదేశం జూన్ 27, 2025: ప్రపంచంలో రెండవ అతిపెద్ద క్రిప్టోకరెన్సీ ఎక్స్ఛేంజ్ అయిన బైబిట్ ఇండియా బ్లాక్చైన్ టూర్ (ఐబిటి) 2025 యొక్క టైటిల్ స్పాన్సర్గా ప్రకటించింది. ఇది భారత్లో వెబ్3 ఉద్యమాన్ని వేగవంతం చేసే లక్ష్యంతో, ఆక్టలూప్ ఆధ్వర్యంలో నిర్వహించే అతి కీలకమైన కార్యక్రమం. ఈ టూర్ జూన్ 28న హైదరాబాద్లో ప్రారంభమై, నవంబర్ 30న బెంగుళూరులో ముగుస్తుంది. ఈ టూర్లో ప్రధాన కార్యక్రమం అయిన మెటామార్ఫోసిస్ 2025 సెప్టెంబర్ 27-28 తేదీలలో న్యూఢిల్లీలో జరగనుంది.

ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా, బైబిట్ భారతదేశంలో బ్లాక్చెయిన్ వ్యవస్థకు తన దీర్ఘకాలిక అంకితభావాన్ని మరోసారి ప్రకటిస్తోంది. ఈ టూర్ భారతదేశంలోని అత్యంత ముఖ్యమైన క్రిప్టో అవగాహన ప్రచారంగా ఉంటుంది. ఇది పాలసీ నిర్ణేతలు, పెట్టుబడిదారులు, ఫౌండర్లు, డెవలపర్లు, మరియు బ్లాక్చెయిన్ అభిమాని సామూహికాన్ని కలిపే ఒక ప్రదేశంగా ఉంటుంది.

బైబిట్ భారతదేశం యొక్క హెడ్ అయిన వికాస్ గుప్తా ఈ భాగస్వామ్యంపై మాట్లాడుతూ, "భారతదేశం బ్లాక్చెయిన్ ఇన్నొవేషన్ కోసం అత్యంత డైనమిక్ ప్లాట్ఫారంగా మారింది. ఐబిటి తో భాగస్వామ్యాన్ని చేపట్టడం ద్వారా, మనం



భారతదేశం యొక్క క్రిప్టో కమ్యూనిటీని విద్యా మరియు బిల్డర్ మద్దతు ద్వారా శక్తివంతం చేయాలని మళ్ళీ ప్రతిజ్ఞ చేస్తున్నాం" అని చెప్పారు.

ఐబిటి యొక్క ప్రతి దశ, హైదరాబాదు, అహ్మదాబాద్, కోల్కతా, గోవా, ముంబై, చెన్నై, బెంగుళూరు మరియు న్యూఢిల్లీ (2 రోజుల సదస్సు) లో నిర్వహించబడుతుంది, భారతదేశంలోని బ్లాక్చెయిన్ రంగంలోని మరింత గొప్పతనాన్ని ప్రతిబింబించే హై-ఇంపాక్ట్ సమావేశాలను అందిస్తుంది. ఈ కార్యక్రమాల్లో గ్లోబల్ ఎక్స్ఛేంజ్ నాయకులతో ఫైరుసైడ్ చాట్స్, భారతదేశంలో డిజిటల్ ఆస్తి వ్యవస్థను రూపకల్పన చేసే పాలసీ మేకర్స్ తో ప్యానెల్ చర్చలు, బిల్డర్-కేంద్రిత వర్క్షాప్స్ మరియు స్టార్టప్ ప్రదర్శనలతో, ఐదుగురు భారతీయ భాషల్లో ఆన్-గ్రౌండ్ బ్రాండ్ యాక్టివేషన్స్ జరగనున్నాయి.

ఈ టూర్లో, వికాస్ గుప్తా "ఫోమో నుండి ఫండమెంటల్స్ భారతదేశం యొక్క క్రిప్టో అవగాహన లోపాలను పరిష్కరించడం" అనే అంశంపై తన ఆలోచనలను పంచుకుంటారు. ఈ సెషన్ లో భారతదేశంలో అధిక క్రిప్టో స్వీకరణ మరియు తక్కువ ఆర్థిక మరియు క్రిప్టో అవగాహన మధ్య ఉన్న గ్యాప్ను వివరించి, బైబిట్ యొక్క కీలకమైన కార్యక్రమాలు బైబిట్ లెర్న్, కమ్యూనిటీ ఎంగేజ్మెంట్, ఐఐటీ ఢిల్లీ మరియు ఐఐటీ ఖరగ్పూర్ లోని బ్లాక్చెయిన్ సమాజాలతో కలిసి నిర్వహించే విశ్వవిద్యాలయాల భాగస్వామ్యాలు గురించి వివరించనున్నారు.

ఐబిటి 2025 యొక్క అత్యంత ఆసక్తికరమైన అంశం, ఆక్టలూప్ యొక్క ఫ్లాగ్షిప్ వెబ్3 సదస్సు అయిన మెటామార్ఫోసిస్ ను మూడు వరుస ఎడిషన్ల తర్వాత బెంగుళూరులో నుండి న్యూఢిల్లీకి తరలించడం. ఇది గ్రాస్రూట్ కమ్యూనిటీల ఉత్సాహాన్ని జాతీయ పాలసీ నిర్ణయాలతో కలిపి, వెబ్3 రంగంలో మరింత అవగాహనను పెంచే ఒక మంగా అవతరించనుంది.

మీడియా బిల్డర్గా, బైబిట్ ఇటీవల భారతదేశంలో ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ - ఇండియా (ఎఫ్ఐయు-ఐఎన్డి)లో తన నమోదు పూర్తి చేసింది. ఈ ప్రక్రియలో భాగంగా, బైబిట్ భారతీయ నియమావళి ప్రకారం పారదర్శకంగా మరియు సరైన రీతిలో కార్యకలాపాలు నిర్వహించడానికి అంకితంగా ఉన్నట్లు మళ్ళీ ప్రకటించింది. ఈ మైలురాయి బైబిట్ యొక్క భారతదేశంలో డిజిటల్ ఆస్తి వ్యవస్థలో నిర్మాణాత్మక మరియు దీర్ఘకాలిక పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉన్నట్లు నిర్ధారిస్తుంది.

## భారత వ్యాపారాలకు యుఏఇ ద్వారా ప్రపంచ విస్తరణ అవకాశాలు

ఫిక్కీ హైదరాబాద్ ఫోరం ఆధ్వర్యంలో 2025 జూన్ 27న నిర్వహించిన "యుఏఇ ద్వారా అంతర్జాతీయ మార్కెట్లలో మీ వ్యాపారాన్ని విస్తరించండి" సదస్సు, భారత సంస్థలకు గ్లోబల్ విస్తరణ దిశగా మార్గనిర్దేశకంగా నిలిచింది. ఈ సదస్సులో 125కు పైగా హైదరాబాద్ కంపెనీలు పాల్గొన్నాయి. తయారీ, లాజిస్టిక్స్, ఫార్మా, ఫుడ్ ప్రాసెసింగ్, ఇంజనీరింగ్ రంగాల నుంచి వ్యాపారవేత్తలు ఈ సమావేశాన్ని విజయవంతంగా అభినందించారు.

సైఫ్ జోన్ డైరెక్టర్ జనరల్ శ్రీ సౌద్ అల్




మజ్రౌయి, 100% విదేశీ యాజమాన్యం, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, వేగవంతమైన కనెక్టివిటీ, సరళ నిబంధనలు వంటి ప్రయోజనాల ద్వారా షార్జా అంతర్జాతీయ వ్యాపారానికి కేంద్రంగా ఎలా నిలుస్తుందో వివరించారు. అనూప్ వారియర్ ప్రవేశపెట్టిన ప్రజెంటేషన్ ద్వారా షార్జాలో వ్యాపారం ప్రారంభించడంలో సౌలభ్యాలపై స్పష్టత వచ్చింది.

ఫిక్కీ తెలంగాణ కోచైర్మన్ శ్రీ జయదేవ్ మీలా, సెపా ఒప్పందం కింద యుఏఇ లాంటి వ్యూహాత్మక కేంద్రాల ప్రాధాన్యతను నొక్కిచెప్పారు. కార్యక్రమాన్ని ముగిస్తూ, ఫిక్కీ కార్యవర్గ సభ్యుడు శ్రీ ధ్రువ్ గుప్తా, ఫిక్కీ భారత వ్యాపారాల గ్లోబల్ విస్తరణకు నిరంతరంగా తోడ్పడుతుందని తెలిపారు.

## భారత మార్కెట్లో మెర్సిడెస్-ఏఎంజీ జీటీ 63 ప్రో ప్రవేశం

భారతదేశంలోని లగ్జరీ కార్ల తయారీ దిగ్గజం మెర్సిడెస్-బెంజ్ తాజాగా ఏఎంజీ జీటీ 63 4మెటిక్ం మరియు ఏఎంజీ జీటీ 63 ప్రో 4మెటిక్ం అనే రెండు హై-పెర్ఫార్మెన్స్ స్పోర్ట్స్ కార్లను ప్రవేశపెట్టింది. రేసింగ్ ప్రియుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ఈ కార్లు అత్యాధునిక ఇంజినీరింగ్, ట్రాక్ నిబద్ధత, మరియు "ఒక ఇంజిన్ %-% ఒక వ్యక్తి" అనే ప్రత్యేకతలతో వస్తాయి. ఇవి ఎమోషనల్ డ్రైవింగ్ అనుభూతిని అందించడమే కాకుండా, ఏఎంజీ యొక్క అసలైన మర్మాన్ని ప్రతిబింబిస్తాయి.

పనితీరు విషయానికి వస్తే, జీటీ 63 4మెటిక్ం 4.0 లీటర్ వి8 బై-టర్బో ఇంజిన్ను కలిగి ఉండి 585 హార్స్ పవర్ శక్తిని ఉత్పత్తి చేస్తుంది. కేవలం 3.2 సెకన్లలో 0 నుండి 100 కి.మీ. వేగాన్ని చేరుకుంటుంది. మ-




రోవైపు, ట్రాక్ ఆధారిత జీటీ 63 ప్రో వేరియంట్ 612 హెచ్పీ శక్తిని కలిగి ఉండి, 3.1 సెకన్లలో అదే వేగాన్ని అందుతుంది. ఇందులో అధిక శక్తిని నిర్వహించగల కూలింగ్ సిస్టమ్లు, ఎయిర్ డిఫ్లెక్టర్లు వంటి ట్రాక్ ఫోకస్ విడిభాగాలు ఉంటాయి.

ధర పరంగా చూస్తే, జీటీ 63 4మెటిక్ం కారుకు ₹3 కోట్లు (ఎక్స్-షోరూమ్), జీటీ 63 ప్రో 4మెటిక్ం కు ₹3.65 కోట్లు నిర్ణయించారు. 2025 నాలుగో త్రైమాసికం నుండి జీటీ 63 డెలివరీలు, 2026 మొదటి త్రైమాసికం నుండి జీటీ 63 ప్రో డెలివరీలు ప్రారంభం కానున్నాయి. మెర్సిడెస్-బెంజ్ ఇండియా ఈ కార్లకు తోడు ప్రీమియం రేసింగ్ సర్క్యూట్లలో ప్రత్యేకమైన ట్రాక్ అనుభవాలను కూడా ప్రారంభించబోతుంది.

అదనంగా, భారతీయ కార్ మార్కెట్లో పెరుగుతున్న రేసింగ్ కార్ కలెక్టర్ సముదాయాన్ని దృష్టిలో ఉంచుకుని, మెర్సిడెస్ తమ ఏఎంజీ కార్ల కోసం కస్టమైజ్డ్ సేవలు, పర్సనలైజ్డ్ డెలివరీ అనుభవాలు, ప్రత్యేక ట్రైనింగ్ మరియు టెక్నికల్ మద్దతును కూడా అందించనుంది. ఇది కేవలం కార్ కొనుగోలుతోనే కాదు, ఒక పూర్తి ఉత్సాహభరిత అనుభవంగా మారనుంది.

## ఫోన్పే-హెడ్ఎఫ్సీ క్రెడిట్ కార్డు యూపీఐతో రివార్డులు

ఫోన్పే మరియు హెచ్డీఎఫ్సీ బ్యాంక్ సంయుక్తంగా 'ఫోన్పే హెచ్డీఎఫ్సీ కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్'ను ప్రారంభించాయి. రూపే నెట్వర్క్ ఆధారితంగా రూపొందించబడిన ఈ క్రెడిట్ కార్డు యూపీఐతో అనుసంధానించబడే సౌలభ్యతతో, వినియోగదారులు స్కాన్ చేసి చెల్లింపు ద్వారా యూపీఐ క్యూఆర్లపై కూడా క్రెడిట్ కార్డ్తో లావాదేవీలు నిర్వహించగలుగుతారు. ఈ క్రెడిట్ కార్డు వేరియంట్లు 'ఉల్టిమో' మరియు 'యునో' పేర్లతో అందుబాటులో ఉన్నాయి.

ఈ కార్డుల ద్వారా ఫోన్పే అనువర్తనంలో బిల్లుల చెల్లింపులు, రీఛార్జ్లు, ప్రయాణ




బుకింగులు, హైపర్లోకల్ వ్యయాలు మరియు ప్రముఖ వాణిజ్యదారులకు చేసే చెల్లింపులపై రివార్డు పాయింట్లు లభిస్తాయి. ఉదాహరణకు, ఫోన్పే అనువర్తన వినియోగంలో 10 శాతం, ఇతర ఆన్లైన్ వ్యాపారులకు 5 శాతం, యూపీఐ స్కాన్ %డ% పేమెంట్ లావాదేవీలపై 1 శాతం రివార్డులు లభిస్తాయి. అదనంగా, దేశీయ విమానాశ్రయ లాంజ్ ప్రవేశం వంటి ప్రత్యేక లాభాలూ ఉన్నాయి.

ఫోన్పే అనువర్తనం నుంచే పూర్తిగా డిజిటల్ విధానంలో దరఖాస్తు చేసుకునే ఈ క్రెడిట్ కార్డు, వినియోగదారులు అందుకున్న వెంటనే యాక్టివేట్ చేసుకుని తమ నెలవారీ బిల్లులను చెల్లించవచ్చు. ఈ ప్రారంభంతో ఫోన్పే ఆర్థిక సేవల విభాగంలోకి బలంగా అడుగుపెట్టింది. ఇప్పటికే 61 కోట్లకు పైగా వినియోగదారులను కలిగి ఉన్న ఫోన్పే, భారతదేశపు అగ్రగామి ఆర్థిక సాంకేతిక సంస్థగా నిలిచింది

## తెలంగాణ-శాన్ డియాగో విద్యా భాగస్వామ్య చర్చలు ప్రారంభం

శాన్ డియాగో విశ్వవిద్యాలయం ప్రతినిధుల బృందం, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలితో సమావేశమై విద్య, అధ్యాపక అభివృద్ధి, సాంకేతిక పరిపాలన రంగాలలో సంభావ్య భాగస్వామ్యాలపై చర్చలు జరిపింది. ఈ సమావేశం ద్వారా తెలంగాణ మరియు అంతర్జాతీయ విద్యా సంస్థల మధ్య బంధాలను బలోపేతం చేయడానికి ఒక కీలకమైన ముందడుగు వేయబడింది.

ఈ భాగస్వామ్యంలో భాగంగా ఎంఎస్ అప్లైడ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి మాస్టర్స్ డిగ్రీలతో పాటు అధ్యాపక శిక్షణ, విద్యా నాయకత్వంపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టబడింది. తెలంగాణ విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యా అవకాశాలను అందించడంపై



దృష్టిసారించారు.

టిజిసిహెచ్ఈ చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్ట రెడ్డి మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్రం ప్రపంచ ప్రమాణాల విద్యను లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతోంది. శాన్ డియాగో విశ్వవిద్యాలయంతో భాగస్వామ్యం ద్వారా ఆ దిశగా మేం మరింత ముందడుగు వేస్తున్నాము" అని చెప్పారు.

శాన్ డియాగో విశ్వవిద్యాలయం డీన్ డాక్టర్ చెల్ రాబర్ట్స్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వ విద్య వ్యవస్థలో నవోద్యమాలు, సామర్థ్యాభివృద్ధిపై తీసుకుంటున్న చర్యలు తమ లక్ష్యాలకు అనుగుణంగా ఉన్నాయని, అధ్యాపకులు మరియు విద్యార్థుల అభివృద్ధికి ఉమ్మడిగా కార్యక్రమాలు రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశం ద్వారా తెలంగాణలో ఉన్నత విద్యా రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే దిశగా సహకారం ప్రారంభమవుతోంది. విద్యా రంగంలో నైపుణ్యాభివృద్ధి, పరిశోధన, విద్యా మార్పిడి కార్యక్రమాలకు ఇది బలమైన బాటవేస్తుంది. ప్రాగతిశీల శిక్షణా విధానాల ద్వారా విద్యార్థులు మరియు అధ్యాపకులు ప్రపంచ స్థాయిలో పోటీ పడగలిగే సామర్థ్యాన్ని పొందుతారు.

## టయోటాపర్యావరణ మాసాన్ని సుస్థిరతతో జరుపుకుంటుంది



టయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) స్థిరమైన వనరుల నిర్వహణ మరియు గ్రీన్ లాజిస్టిక్స్పై బలమైన దృష్టితో పర్యావరణ మాసం 2025ను ముగించింది. 'సస్టైనబుల్ రిసోర్స్ మేనేజ్మెంట్ డ్రైవ్' అనే థీమ్ కింద మరియు టయోటా యొక్క గ్లోబల్ ఎన్విరాన్మెంటల్ ఛాలెంజ్ 2050 ద్వారా మార్గనిర్దేశం చేయబడిన టికెఎం, 17 ఎలక్ట్రిక్ ట్రక్కులను ప్రవేశపెట్టడం, మిశ్రమ లాజిస్టిక్స్ మరియు రిటర్న్ లాజిస్టిక్స్ తగ్గింపు నమూనాలను అమలు చేయడం మరియు వనరుల-సమర్థవంతమైన కార్యకలాపాలను ప్రోత్సహించడం వంటి ప్రభావవంతమైన కార్యక్రమాలను ప్రారంభించింది. ఉద్యోగులు, సరఫరాదారులు, డీలర్లు మరియు స్థానిక సంఘాలతో సహా 3,100 మందికి పైగా వాటాదారులు చురుకుగా పాల్గొన్నారు, కార్బన్ తటస్థత మరియు పర్యావరణ స్పృహతో కూడిన జీవనం వైపు సమిష్టి కృషిని బలోపేతం చేశారు.

ఈ చర్యలకు అనుబంధంగా, టికెఎంతన బిడాడి ప్లాంట్లో 'సస్టైనోవేషన్ హబ్' కింద పర్యావరణ అనుకూల ఉత్పత్తులు మరియు స్థిరమైన ఆవిష్కరణలను ప్రదర్శించే గ్రీన్ ఎగ్జిబిషన్ను నిర్వహించింది. విద్యార్థుల నేతృత్వంలోని ప్రదర్శన సున్నా-ఖర్చు రీసైకిల్ చేసిన పదార్థాలను ఉపయోగించి అట్టడుగు పర్యావరణ ఆవిష్కరణలను మరింత ప్రోత్సహించింది. నిపుణుల సెషన్లు, చెట్ల పెంపకం మరియు అవగాహన డ్రైవ్లతో పాటు ఈ ప్రయత్నాలు, దాని విలువ గొలుసు అంతటా స్థిరత్వాన్ని ఏకీకృతం చేయడం మరియు జాతీయ వాతావరణ లక్ష్యాలకు అనుగుణంగా పరిశుభ్రమైన, పచ్చటి భవిష్యత్తు వైపు కమ్యూనిటీలను శక్తివంతం చేయడంలో టికెఎంయొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తాయి.

## ఒప్పో కె13ఎక్స్ 5జి లాంచ్: స్టైల్ బలాన్ని అందుకుంటుంది




జూన్ 27, 2025న లాంచ్ అవుతున్న ఒప్పో కె13ఎక్స్ 5జి, ₹15,000 లోపు అత్యంత దృఢమైన మరియు అత్యంత మన్నికైన 5%+% స్మార్ట్ఫోన్గా నిలిచింది. ఒప్పో ఇ-స్టోర్ మరియు ఫ్లిప్కార్ట్లో అందుబాటులో ఉన్న ఈ ఫోన్ మిడ్నైట్ వైలెట్ మరియు సన్సెట్ పీచ్ రంగులలో వస్తుంది, దీని ధరలు ₹11,999 నుండి ప్రారంభమవుతాయి. ఏరోస్పేస్-గ్రేడ్ మెటీరియల్స్, క్రిస్టల్ షీల్డ్ గ్లాస్ మరియు స్పాంజ్-ప్రేరేపిత షాక్ అబ్జార్ప్షన్ సిస్టమ్ను కలిగి ఉన్న ఇది %ూ+ూ% మరియు ఎంఐఎల్-ఎస్టిడి 810-హెచ్ వంటి ప్రపంచ ప్రమాణాల ద్వారా ధృవీకరించబడింది. బలమైన 6000 ఎంఏహెచ్ బ్యాటరీ వేగవంతమైన 45 వాట్స్ ఛార్జింగ్కు మద్దతు ఇస్తుంది, కాల్స్, వీడియోలు మరియు గేమ్లకు దీర్ఘకాలిక శక్తిని అందిస్తుంది. ఫోన్ ఐపి65 నీరు మరియు ధూళి నిరోధకతను కూడా అందిస్తుంది మరియు అదనపు రక్షణ కోసం యాంటీ-డ్రాప్ షీల్డ్ కేస్ను కలిగి ఉంటుంది. కె13ఎక్స్ 5జిదాని 120 హెర్ట్జ్, 6.67-అంగుళాల డిస్ప్లే, అల్ట్రా-లౌడ్ ఆడియో మరియు 50 ఎమ్ పి ఎఐ కెమెరా సిస్టమ్తో బహుళ ఎఐ లక్షణాలతో మెరుగుపరచబడిన టాప్-టైర్ వినోదాన్ని అందిస్తుంది. మీడియాటెక్ డైమెన్సిటీ 6300 ప్రాసెసర్తో ఆధారితం మరియు ఆండ్రాయిడ్ 15-ఆధారిత కలర్ఓఎస్ 15పై నడుస్తుంది, ఇది సున్నితమైన మల్టీ టాస్కింగ్ మరియు సృజనాత్మక కార్యాచరణను నిర్ధారిస్తుంది. ఏఐ లింక్బూస్ట్ 2.0 బలమైన నెట్వర్క్ కనెక్టివిటీని నిర్ధారిస్తుంది, అయితే స్థానిక తయారీ మరియు విస్తృతమైన మన్నిక పరీక్ష ఫోన్ వాస్తవ ప్రపంచ పరిస్థితుల కోసం నిర్మించబడిందని హామీ ఇస్తుంది. ఒప్పో కె13ఎక్స్ 5జి కఠినమైన డిజైన్, స్మార్ట్ పనితీరు మరియు స్టైలిష్ ఆకర్షణను కలపడం ద్వారా సరసతను పునర్నిర్వచిస్తుంది.

## తెలంగాణలో ఆన్లైన్ బెట్టింగ్ పై ప్రహార్ హెచ్చరిక



తెలంగాణలో ఆన్లైన్ రియల్ మనీ గేమ్స్పై నిషేధం ఉన్నప్పటికీ, ప్రజలు విస్తృతంగా ఆఫ్షోర్ స్పోర్ట్స్ బెట్టింగ్ మరియు క్యాసినోలకు ఆకర్షితులవుతున్నారని ప్రహార్ సంస్థ అధ్యయనం వెల్లడించింది. సర్వేలో పాల్గొన్న 96% మందికి ఇది చట్టవిరుద్ధమని తెలిసినా, 87% మంది ప్రతిరోజూ బెట్టింగ్ చేస్తుండటం గమనార్హం. ముఖ్యంగా శీఘ్రంగా డబ్బు సంపాదించాలనే ఆకాంక్ష (97%) ముఖ్య ప్రేరణగా మారింది. నిషేధం వల్ల దేశీయ గేమింగ్ సంస్థలు నష్టపోయి, విదేశీ బెట్టింగ్ ప్లాట్ఫామ్కు అవకాశాలు పెరిగినట్లు కనిపిస్తోంది.అధ్యయనంలో పాల్గొన్నవారిలో ఎక్కువమంది యువకులు, పురుషులు, మరియు విద్యావంతులు ఉండగా, విపిఎన్, టెలిగ్రామ్ లింకుల ద్వారా చట్టాన్ని తప్పించుకుంటూ గేమ్స్ ఆడుతున్నారు. 94% మంది చట్టబద్ధత లేకుండా తమ అసలు పేరు, కెవైసి తప్పించుకుంటున్నారు. వినియోగదారులలో 94% మంది రియల్ మనీ గేమింగ్ను నియంత్రణతో చట్టబద్ధం చేయాలని కోరుకుంటున్నారు. ప్రహార్ అభిప్రాయం ప్రకారం, నిషేధం కంటే తెలివైన నియంత్రణే సరైన మార్గమని, భద్రతతో కూడిన పారదర్శక వ్యవస్థను నిర్మించాల్సిన అవసరం ఉందని స్పష్టమవుతోంది.

## రైలులో స్విగ్గీ ఆహారం విద్యార్థుల అభిమానంగా మారింది




ఈ వేసవిలో విద్యార్థులలో స్విగ్గీ ఫుడ్ ఆన్ ట్రైన్ సర్వీస్ ప్రజాదరణ పొందింది, సాంప్రదాయ రైల్వే భోజనాలకు మించి విస్తృత శ్రేణి వంటకాలు మరియు ఆహార ఎంపికలను అందిస్తోంది. మే 2025లో విద్యార్థుల నుండి వచ్చిన ఆర్డర్లలో మూడింట ఒక వంతు కంటే ఎక్కువ విద్యార్థుల నుండి వచ్చినందున, ఈ సేవ సౌకర్యవంతమైన ఆహారం మరియు ఆరోగ్యకరమైన భోజనం రెండింటికీ బలమైన డిమాండ్ను చూస్తోంది. విద్యార్థులు బిర్యానీ మరియు బర్గర్ల నుండి మధ్యధరా మరియు వేగన్ వంటకాల వరకు ప్రతిదీ ఆర్డర్ చేస్తున్నారు, వారి ప్రయాణ ప్లేట్లలో ఆనందం మరియు పోషకాహారం యొక్క మిశ్రమాన్ని చూపిస్తున్నారు. ప్రధాన విద్యార్థుల ప్రయాణ మార్గాలలో దాని కేంద్ర స్థానం కారణంగా నాగ్పూర్ స్టేషన్ అత్యంత ప్రజాదరణ పొందిన ఫుడ్ స్టాప్గా అవతరించింది.ముఖ్యంగా, ఐఐటీలు మరియు విఐటి వంటి అగ్రశ్రేణి సంస్థల నుండి ఇంజనీరింగ్ విద్యార్థులు దాదాపు 70% ఆర్డర్లను కలిగి ఉన్నారు, తరచుగా స్విగ్గీ ద్వారా గ్రూప్ లేదా బహుళ వ్యక్తిగత ఆర్డర్లను చేస్తారు. కొంతమంది విద్యార్థులు తమ బడ్జెట్లను ఒత్తిడి చేయకుండా ప్రయాణ కోరికలను నిర్వహించడానికి బిఎన్పిఎల్ (ఇప్పుడే కొనండి తర్వాత చెల్లించండి)ని కూడా ఎంచుకుంటున్నారు. విద్యార్థులు ఒక స్టేషన్లో భోజనం, మరొక స్టేషన్లో డెజర్ట్ను ఆర్డర్ చేయడం ఒక ప్రత్యేక ధోరణి, ఐఆర్సిటిసితో స్విగ్గీ భాగస్వామ్యం ద్వారా 100 కంటే ఎక్కువ స్టేషన్లలో వారి సీట్లకు నేరుగా ఆహారం డెలివరీ చేయబడుతుంది. ఈ చొరవ సాధారణ రైలు ప్రయాణాలను ఆహ్లాదకరమైన, రుచికరమైన అనుభవాలుగా మారుస్తోంది.

## డా. ప్రమోద్ పాల మధుమేహ యోగా అవగాహన



హైదరాబాద్కు చెందిన హృదయ, మధుమేహ నిపుణుడు డా. ప్రమోద్ పాల, అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజలలో ఆరోగ్య అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక వీడియో ప్రచారం ప్రారంభించారు. ప్రొఫెషనల్ యోగా బోధకుడితో కలిసి రూపొందించిన ఈ వీడియోలో, హృదయ సంబంధిత వ్యాధులు మరియు మధుమేహంపై దృష్టి సారిస్తూ, ప్రయోజనకరమైన యోగాసనాలను ప్రదర్శించి వాటి వైద్య విలువలను వివరించారు. "యోగం మందులకూ జీవనశైలీకీ మధ్య వంతెన" అని పేర్కొన్న ఆయన, ఆరోగ్యాన్ని సహజంగా నియంత్రించేందుకు యోగాన్ని ముందస్తు పరిష్కారంగా సూచిస్తున్నారు.



# ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన పీవీ

తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టి..సంపదను పేదలకు పంచిన స్వర్గీయ మాజీ ప్రధాని, భారత రత్న పీవీ నరసింహారావు గొప్ప నాయకుడని పంచాయతీరాజ్ గ్రామీణాభివృాఎద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ సీతక్క కొనియాడారు. తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ప్రజాభవన్లో ఆ మహనీయుడి చిత్రపటానికి నివాళులు అర్పించి, ఆయన సేవలను గుర్తు చేసుకున్న మంత్రి సీతక్క మంత్రి సీతక్క తో పాటు వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కాంగ్రెస్ యువ నాయకులు కుంజా సూర్య, కాంగ్రెస్ నాయకురాలు రేగులపాటి రమ్యా రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడారు. తెలంగాణ బిడ్డ, దేశ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తున్నాము దేశంలో ఆర్థిక సంస్కరనలకి శ్రీకారం చుట్టి.. సంపద పెంచారు పేదలకు పెంచారు. ఆయన బహు భాషా కోవిదుడు.. ఆయనకు భాషలే కాదు ఆయనకు ప్రజల బాధలు కూడా తెలుసు. పీవీ ఎన్నో సంస్కరణలు తెచ్చి పేదల జీవితాల్లో వెలుగులు నింపారు. భూ సంస్కరణలు అమలుచేసి ఎస్సీ ఎస్టీ బీసీలకు లక్షలాది ఎకరాల భూములు పంచారు.విద్య వైద్య రంగాల్లో ఆయన ఎనలేని కృాషి చేశారు. ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిన పివి మా అందరికీ స్ఫూర్తిదాయకం. ఆయన జయంతి సందర్భంగా ఇదే మా నివాళి అని సీతక్క పేర్కొన్నారు.

మంత్రి సీతక్కతో సెర్ప్ అడిషనల్ సీఈవో భేటీ

సచివాలయంలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృాఎద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్కతో మర్యాద పూర్వకంగా బేటీ అయిన సెర్ప్ అడిషనల్ సీఈఓ పీ. కాత్యాయని దేవి. ఇటీవలే సెర్ప్ అడిషనల్ సీఈఓ గా నియమితులైన కాత్యాయని దేవిని అభినందించిన మంత్రి సీతక్క. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే లక్ష్యానికి అనుగుణంగా పనిచేయాలని కాత్యాయనీ దేవికి సూచించిన మంత్రి సీతక్క. స్థానికంగా లభించే వస్తువులు, ఉత్పత్తులతో మహిళా సంఘాల చే పరిశ్రమలు ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశాలు జారీ చేశారు.

## పీవీ ఆర్థిక సంస్కరణల పితామహుడు

- దేశానికి ఎనలేని సేవలను అందించిన గొప్ప నాయకుడు
- పీవీకి నివాళులు అర్పించిన సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణల పితామహుడు అని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి కొనియాడారు. భారతరత్న పి.వి.నరసింహారావు జయంతి సందర్భంగా జూబ్లీ హిల్స్ లోని తన నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి. ఈ సందర్భంగా పీవీ నరసింహారావు సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు.బహుభాషాకోవిదుడి గా, రచయితగా, ఆర్థిక సంస్కరణల పితామహుడిగా ఆయన దేశానికి ఎనలేని సేవలను అందించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు.దేశాన్ని ప్రగతిపథంలో నడిపించడంలో పీవీ పాత్ర ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేంద్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, సత్తుపల్లి మట్టా రాగమయి ,టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

## పీవీకి నివాళులర్పించిన కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పీవీ బహుముఖ ప్రజ్ఞాశాలి.. బహుభాషాకోవిదుడు.. దేశ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి..మన పీవీ తెలంగాణ ఖ్యాతిని ఖండాంతరాలకు చాటిన మహా మేధావి.. భారత మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు జయంతి నేడు. 104 వ జయంతి సందర్భంగా దేశానికి వారు అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ నివాళులు అర్పించారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, భారత ప్రధానిగా క్లిష్టసమయాల్లో బాధ్యతలు స్వీకరించిన పీవీ.. ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన భారతదేశాన్ని భారత ప్రధానిగా తన శక్తియుక్తులతో గట్టెక్కించారు. రాజకీయాల్లో పీవీ అపరచాణక్యుడు. ఆయన ఏ పదవి చేపట్టినా అది ప్రజల పక్షంగానే నడిచింది. ముఖ్యమంత్రి నుంచి దేశ ప్రధాని వరకు ఆయన ప్రజల మనిషిగానే పనిచేశారు. కవి, రచయిత, అనువాదకుడు, కథకుడు, పాత్రికేయుడిగా ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివి. తనకు వారసత్వంగా వచ్చిన భూమిని పేదలకు పంచిన త్యాగశీలి మన పీవీ. ఇంతటి గొప్ప వ్యక్తి సేవలను కాంగ్రెస్ విస్మరించినా మోదీ సర్కారు భారత రత్న పురస్కారంతో గౌరవించిందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తు చేశారు.

# 3 లేయర్లుగా తెలంగాణ

- 3 లేయర్లుగా తెలంగాణ రాష్ట్రాన్ని విభజించాలనుకున్నాం
- రాబోయే 100 రోజుల్లో కోర్ అర్బన్ రీజియన్‌కు ప్రణాళికలు సిద్ధం
- 6 వరుసల ఫ్లైఓవర్ అందుబాటులోకి
- 6 వరసల ఫ్లై ఓవర్ గచ్చిబౌలి ఇక నో ట్రా'ఫికర్'
- రూ.182.72 కోట్ల వ్యయంతో ఫ్లైఓవర్ నిర్మాణం
- హైదరాబాద్ అభివృద్ధికి పీజేఆర్ ఎంతగానో కృషి చేశారు
- అందుకే గచ్చిబౌలి ఫ్లైఓవర్‌కు పీజేఆర్ పేరు పెట్టాం
- సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఆటంకాలను అధిగమించి కంచ గచ్చిబౌలిని అభివృాఎద్ధి చేస్తామని సీఎం రేవంతడ్డి స్పష్టం చేశారు. అక్కడి భూముల్లో అభివృాఎద్ధి ఆటంకాలు తాత్కాలికమేనని, కంచ గచ్చిబౌలిలో కొత్త కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. పీజేఆర్ ఫ్లైఓవర్ను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం ప్రసంగించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చేందుకు పి.జనార్ధన్రెడ్డి (పీజేఆర్) చేసిన కృాఎషి మరువలేనిది. ఆయన పోరాటాల వల్లే హైదరాబాద్కు కృాఎష్ణా, గోదావరి జలాలు వచ్చాయి. ఎప్పుడు పిలిచినా పలికే పేదల నాయకుడిగా ఎంతో గొప్ప పేరు సంపాదించారు. హైదరాబాద్ దోమలగూడలోని పీజేఆర్ ఇల్లు ఒక జనతా గ్యారేజీగా కనిపించేది. పీజేఆర్ కృాఎషితోనే హైటెక్ సిటీ గచ్చిబౌలికి మంజూరైంది. హైటెక్ సిటీకి నేదురుమల్లి జనార్ధన్రెడ్డి శంకుస్థాపన చేశారు. ఆయన పునాది రాయి వేస్తే చంద్రబాబు దాన్ని మరోస్థాయికి తీసుకెళ్లారు. ప్రపంచంలోని నగరాలతో హైదరాబాద్ పోటీ పడాలి. న్యూయార్క్, టోక్యో వంటి నగరాలతో హైదరాబాద్ పోటీపడుతోంది. ఎంత మంది రాక్షసులు అడ్డుపడినా మా యజ్ఞం ఆగదు. రైజింగ్ తెలంగాణ-2047 లక్ష్యంతో మాతో అందరూ కలిసి వస్తున్నారు. 3 లేయర్లుగా తెలంగాణ..3 లేయర్లుగా తెలంగాణ రాష్ట్రాన్ని విభజించాలనుకున్నాం. రాబోయే 100 రోజుల్లో కోర్ అర్బన్ రీజియన్కు సంబంధించిన ప్రణాళికలు సిద్ధమవుతాయి. కాలుష్యం కారణంగా నేడు ఢిల్లీలో నివసించలేని పరిస్థితి ఏర్పడింది. దేశ రాజధానిలో నివసించలేని పరిస్థితి వచ్చిందంటే పాలకులు సరైన ప్రణాళిక లేకపోవడమే కారణం. వర్షం వస్తే చెన్నై అతాలాకుతలమవుతోంది, బెంగళూరు నగరం ట్రాఫిక్లో చిక్కుకుంటోంది. ఢిల్లీ, చెన్నై, బెంగళూరు నుంచి మనం నేర్చుకోవాలి. హైదరాబాద్లో కాలుష్యం తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాం. డీజిల్ బస్సులను నగరానికి అవతలకు పంపించే చర్యలు చేపట్టాం. నగరంలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే తిరిగేలా చూస్తాం. ఎలక్ట్రిక్ కార్లు, ఆటోలు కొంటున్న వారికి పన్ను లేకుండా చేస్తున్నాం. నాలాలు కబ్జాలకు గురవడం వల్లే నగరంలో ముంపు తీవ్రత పెరిగింది.

చెరువుల్లో అక్రమ నిర్మాణాలను మాత్రమే హైడ్రా కూల్చి వేసింది. వరద నీళ్లు వెళ్లేందుకు చెరువుల్లేకుండా కొందరు కబ్జాలు చేశారు. బతుకమ్మకుంటను భారాస నాయకులు ఆక్రమించుకుంటే.. కబ్జా నుంచి విడిపించాం. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ అభివృాఎద్ధి చేస్తే 5లక్షల ఉద్యోగాలు వచ్చాయి. హైదరాబాద్పై ఒత్తిడి పెరుగుతున్నందునే 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని చేపట్టాం. 2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోంది. శేరిలింగంపల్లి నియోజకవర్గం నాలుగు నియోజకవర్గాలుగా మారబోతోంది. అందరికీ అభివృాఎద్ధిలో భాగస్వాములయ్యే అవకాశం వస్తుంది అని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్బాబు, పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్ ఐటీ కారిడార్లోని వాహనదారులకు ఊరట కల్పించేందుకు నేటి నుంచి మరో ఫ్లైఓవర్ అందుబాటులోకి వచ్చింది. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి కొండాపూర్ వరకు 6 వరుసలతో నిర్మించిన పీజేఆర్ ఫ్లైఓవర్ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి రావడంతో గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గనుంది. మహానగరంలో వ్యూహాత్మక రహదారుల అభ్యాఎద్ధి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఫ్లైఓవర్లు నగర వాసులకు ఒక్కొక్కటిగా అందుబాటులోకి వస్తున్నాయి. ఔటర్ రింగు రోడ్డు నుంచి కొండాపూర్ వరకు రూ.182.72 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఫ్లైఓవర్ వాహనదారులకు అందుబాటులోకి వచ్చింది. ప్రభుత్వం ఈ ఫ్లైఓవర్కు పీజేఆర్ ఫ్లైఓవర్గా నామకరణం చేయగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. తగ్గనున్న ట్రాఫిక్



రద్దీ : రూ.140 కోట్ల అంచనా వ్యయంతో 2022 మార్చి 1న దీని నిర్మాణానికి గత ప్రభుత్వం శంకుస్థాపన చేసింది. అంచనా వ్యయం మరో రూ.40 కోట్లు పెరిగి ఈ ఏడాది జూన్ 15న వంతెన నిర్మాణ పనులు పూర్తయ్యాయి. 6 వరుసల్లో 24 మీటర్ల వెడల్పుతో 1.2 కిలో మీటర్ల పొడవుతో నిర్మితమైన ఈ ఫ్లైఓవర్కు ఓ ప్రత్యేకత ఉంది. ఇప్పటికే అక్కడ రెండు ఫ్లైఓవర్లు నిర్మించగా, వాటిపై మూడో స్థాయి నిర్మాణంగా దీన్ని నిర్మించారు. ఈ ఫ్లైఓవర్ వల్ల ఔటర్ రింగు రోడ్డు నుంచి కొండాపూర్, హఫీజ్పేట్ మార్గాలకు వెళ్లే వాహనాలకు ఎంతో అనుకూలంగా ఉంటుంది. అలాగే హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్టు మెరుగైన కనెక్టివిటీని అందిస్తుంది. కొండాపూర్ నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లేందుకు ఈ ఫ్లైఓవర్ మరింత అనుకూలంగా ఉంటుంది. ప్రయాణ సమయాన్ని ఆదా చేయడంతో పాటు గంటల తరబడి ట్రాఫిక్లో చిక్కుకోకుండా గమ్యస్థానాలను వేగంగా చేరుకోవచ్చు. దీంతో నిత్యం రద్దీగా ఉండే గచ్చిబౌలి జంక్షన్లో ఇక నుంచి ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గనుంది. పూర్తయిన 37 ఫ్లైఓవర్ పనులు : హైదరాబాద్ మౌలిక సదుపాయల అభివృాఎద్ధిలో ఈ ఫ్లైఓవర్ ప్రారంభం కీలకంగా భావిస్తున్న ప్రభుత్వం, ఎస్ఆర్డీపీ ద్వారా చేపట్టిన మొత్తం 42 ఫ్లైఓవర్ పనుల్లో 37 ఈ ఫ్లైఓవర్తో పూర్తయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో కలిసి ఫ్లైఓవర్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, ఎస్ఆర్డీపీ పనుల్లో వేగం పెంచాలని అధికారులను సూచించారు. ఫలక్నుమా రైల్వేపై వంతెన నుంచి శాస్త్రిపురం ఆర్ఓబీ పనులను రెండు, మూడు నెలల్లో పూర్తి చేయాలని రైల్వే అధికారులను కోరారు. జులై చివరి నాటికి ఫలక్నుమా ఆర్ఓబీ పనులను, ఆగస్టు చివరి నాటికి శాస్త్రిపురం ఆర్వోబీ పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఈ రెండు పూర్తతే ఎస్ఆర్డీపీలో మొత్తం 39 పనులు పూర్తి కానున్నాయి. నగరానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడానికి దృాఎష్టి సారించిన సర్కారు హెచ్సిటీ ప్రాజెక్టులో భాగంగా జీహెచ్ఎంసీకి రూ.7 వేల 32 కోట్లను కేటాయించింది. ఈ పనులు ప్రస్తుతం టెండర్ దశలో ఉన్నట్లు తెలిపిన జీహెచ్ఎంసీ, కొన్ని త్వరలోనే ప్రారంభం కానున్నట్లు తెలిపింది.

### సింగరేణి ప్రమాద బీమా పథకం

## దేశానికి ఆదర్శం

- సింగరేణి ఉద్యోగి కుటుంబానికి రూ.1.2 కోట్ల ప్రమాద బీమా చెక్కు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు




తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు సింగరేణిలో అమలు జరువుతున్న ఉచిత ప్రమాద బీమా పథకం కింద ఇటీవల ప్రమాదంలో మృాఎతి చెందిన ఒక కార్మికుని కుటుంబానికి రూ.1.20 కోట్ల బీమా సొమ్ము చెక్కును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అందజేశారు. శనివారం మహాత్మా జ్యోతి రావ్ పూలే ప్రజా భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ చెక్కును మృాఎతి చెందిన రామగుండం- 1 ఏరియాకు చెందిన సపోర్టు మెన్ పెంద్రి రంజిత్ కుమార్ భార్య లతకు అందజేశారు. సింగరేణి కార్మికుడు పెంద్రి రంజిత్ కుమార్కు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో శాలరీ ఖాతా ఉంది. ఇటీవల ఆయన రోడ్డు ప్రమాదంలో మృాఎతి చెందారు. ఈ నేపథ్యంలో మృాఎతుడి నామినీగా ఉన్న భార్య లతకు రూ.1.2 లక్షల ప్రమాద బీమా కింద చెల్లించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ... సింగరేణి సంస్థలో అమలు జరువుతున్న రూ.1.2 కోట్ల ప్రమాద బీమా పథకం ప్రభుత్వ రంగ సంస్థలకే గాక అన్ని రాష్ట్రాలకు ఆదర్శప్రాయ మైందన్నారు. అనుకోని ప్రమాదంలో కార్మికుడు మృాఎతి చెందినట్లయితే అతని కుటుంబం వీధిన పడకుండా ఆర్థిక భరోసా కల్పించడం కోసం ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. మృాఎతుని కుటుంబానికి త్వరలో కారుణ్య నియామక పత్రాలు అందచేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, రెడ్కో వైస్ చైర్మన్, ఎండీ అనీలా, ఎస్ బీ ఐ డీజీఎం నీలాక్షి సింగ్, రీజనల్ మేనేజర్ సురేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ శ్రీ ఎస్ డి ఎం సుభాని తదితరులు పాల్గొన్నారు.

## మహాన్యూస్ ఛానల్‌పై దాడి అమానుష చర్య

- దాడి వెనుక ఎంతపెద్దవారున్నా చర్యలు తప్పవని హెచ్చరిక
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మహాన్యూస్ ఛానల్ కార్యాలయంపై బిఆర్ ఎస్ మూకల దాడిని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇది అమానుష చర్య అని పేర్కొన్నారు. మీడియా సంస్థల కార్యాలయాలపై ఈ రకంగా భౌతిక దాడులకు పాల్పడడం, విధ్వంసం సృాఎష్టించడం దారుణమని ఇది పత్రికా స్వేచ్ఛపై దాడి అని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పక్షాన ప్రభుత్వం తరవున ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రకటించారు. సంస్థలు, వ్యవస్థలపై పెయిడ్ ఆర్టిస్ట్ లతో ఈ విధంగా దాడులు చేయించడం ప్రజాస్వామ్యంలో సరైనదికాదని స్పష్టం చేశారు. పార్టీ పరంగా ఛానల్స్ నిర్వహిస్తూ పెయిడ్ ఆర్టిస్ట్ లతో ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా పత్రికా స్వేచ్ఛను దుర్వినియోగపరుస్తూ ప్రభుత్వంపై ఇష్టమొచ్చిన రీతిలో బురద జల్లుతున్నారని అన్నారు. ఏదైతే నిజాన్ని నిర్భయంగా అధికార పక్షమనో, ప్రతిపక్షమనో తేడా లేకుండా ధైర్యంగా న్యూస్ ప్రచారం చేస్తున్న ఎలక్ట్రానిక్ మీడియా గాని ధైర్యంగా న్యూస్ ప్రచురిస్తున్న ప్రింట్ మీడియాకు ముఖ్యమంత్రి రేవంతడ్డి నేతృాఎత్వంలో ప్రజాప్రభుత్వం అండగా ఉంటూ పూర్తి రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి దాడులకు చోటులేదని అన్నారు. న్యూస్ ఛానల్ కార్యాలయంపై దాడికి పాల్పడి హత్యాయత్నానికి ప్రయత్నించిన వారి వెనుక ఎంతటి ఎంత పెద్దవారున్నా వదిలిపెట్టేదిలేదని దోషులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి దాడులను అరాచకాలను సహించేదిలేదన్నారు.

## జుత్తాడ హత్యల కేసులో సంచలన తీర్పు..!

- ఆరుగురిని హత్య చేసిన కేసులో నిందితుడికి ఉరిశిక్ష
- రూ.10,000 జరిమానా
- కీలక తీర్పు ఇచ్చిన న్యాయమూర్తి
- పాత కక్షల నేపథ్యంలోనే హత్యలు
- చిన్నారులను సైతం హత్య చేసిన నిందితుడు
- నిందితుడికి ఉరిశిక్ష తీర్పుతో బాధిత బంధువుల హర్షం
- పెందుర్తి సీఐ పనితీరు భేష్



(సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి) : విశాఖ జిల్లా పెందుర్తి మండలం జుత్తాడలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురిని అతి కిరాతకంగా హత్య చేసిన ఘటనలో నాల్గో అడిషనల్ జిల్లా న్యాయమూర్తి కీలక తీర్పును ఇచ్చారు.

నిందితుడు బత్తిన అప్పలరాజుకు ఉరిశిక్షతోపాటు పదివేల జరిమానా విధించారు.నాలుగేళ్ల క్రితం పెందుర్తి జుత్తాడాలో ఈ ఘటన సంచలనం రేపింది.నిందితుడు పాత కక్షలు నేపథ్యంలో ఒకే కుటుంబంలోని ఆరుగురిని అతి కిరాతకంగా నరికి చంపాడు.2021 ఏప్రిల్ 15న ఈ సంఘటన చోటు చేసుకుంది.ఈ కేసుకి సంబంధించి న్యాయమూర్తి కీలకతీర్పును వెల్లడించారు.

**ఇక పూర్తి వివరాల్లోకి వెళ్తే.. :** జుత్తాడ గ్రామానికి చెందినబమ్మిడి విజయ్ కుమార్,బత్తిన అప్పలరాజు కుటుంబాల మధ్య కొన్నేళ్లుగా తగాదాలు కొనసాగుతున్నాయి.బత్తిన అప్పలరాజు కుమార్తె పార్వతిని బమ్మిడి అప్పలరాజు మోసం చేశాడనే ఆరోపణలపై ఆ రెండు కుటుంబాల మధ్య తరచుగా వివాదాలు జరుగుతూ ఉండేవి.ఈ వివాదానికి సంబంధించి గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీ కూడా జరిగింది.2018లో విజయ్ కుమార్ పై పెందుర్తి పోలీస్ స్టేషన్ లో అప్పలరాజు కుటుంబీకులు ఫిర్యాదు చేశారు.ఈ క్రమంలో విజయ్ కుమార్ రిమాండ్ కు వెళ్లి బయటకు రావడం జరిగింది. విజయ్ కుమార్ గత కొన్నేళ్ల నుంచి కుటుంబంతో బెజవాడ లో ఉండేవాడు.వివాహానికి సంబంధించి పెళ్లి కార్డులు పంచే నిమిత్తంతన కుటుంబ సభ్యులతో2021 ఏప్రిల్ నెలలో 15వ తారీకు ముందు రెండు రోజుల క్రితమే విజయ్ కుమార్ జుత్తాడ కు రావడం జరిగింది. విజయ్ కుమార్ పై కక్ష పెట్టుకున్న బత్తిన అప్పలరాజు సరైన అవకాశం కోసం కోసం ఎదురు చూడ సాగాడు.విజయ్ కుమార్ గ్రామానికి వచ్చినట్లు తెలియడంతో మరింత ప్రతీకారేక్షతో రగిలిపోయాడు. తన కుమార్తె జీవితాన్ని విజయకుమార్ నాశనం చేశారని ఆగ్రహంతో రగిలిపోతున్న అప్పలరాజు తెల్లవారుజామువిజయ్ కుమార్ ఇంట్లో వారందరిని విచక్షణా రహితంగా కత్తితో నరికి చంపేసాడు.ఆ సమయంలో ఇంట్లో విజయ్ కుమార్ తండ్రి రమణ భార్య ఉషారాణి ఇద్దరు పిల్లలు అత్త, చిన్నత్త ఉన్నారు.తెల్లవారుజామున చిన్నక్క బయటకు వచ్చి వాకిలి కడుగుతుండగా అప్పుడే అక్కడికి వచ్చిన వచ్చిన బత్తుల అప్పలరాజు ఆమెపై కత్తితో దాడి చేసి చంపేశాడు.వెంటనే ఇంట్లోకి ప్రవేశించివేర్వేరు రూములో ఉన్న వారిని విచక్షణారహితంగా దాడి చేసి హత్య చేశాడు.అందులో ఇద్దరు చిన్న పిల్లలను కూడా చూడకుండా కిరాతకంగా నరికి చంపాడు.విజయ్ కుమార్ తండ్రి రమణ (63), భార్య ఉషా రాణి (31), మేనత్త రమాదేవి (53), అత్త అరుణ ( 40),పిల్లలు ఉదయ్(2), ఉర్విశ (ఆరునెలలు) లు ఈ ఘటనలో చనిపోయారు.ఆ ఆరుగురిని హత్య చేసిన తర్వాత నిందితుడు అప్పలరాజు బయటకు వచ్చి అరగంట సేపు పైన కూర్చుని అనంతరం 100 కి కాల్ చేయడంతో పెందుర్తి పోలీసులు వచ్చి అతన్ని అరెస్టు చేయడం జరిగింది.హత్యకు ఉపయోగించిన ఆయుధాన్ని కూడా పోలీసులు స్వాధీనం చేసుకోవడం.ఈ ఘటనకు సంబంధించి సమాచారం తెలియడంతో అప్పటినగర పోలీసు కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా,క్రైమ్ డిసిపి సురేష్ బాబు,వెస్ట్ ఏసీపీ శ్రీపాదరావు,పెందుర్తి సీఐ అశోక్ కుమార్లు అక్కడకు చేరుకునిపలు వివరాలు సేకరించారు. తప్పించుకున్న విజయ్ కుమార్..విజయ్ కుమార్ తన పెద్ద కుమారుడుతో కలిసి శివాజీ పాలెం లో ఉండిపోవడంతోఈ ఘటన నుంచి తప్పించుకున్నాడు.విజయ్ కుమార్ ను టార్గెట్ చేసి పథకం ప్రకారం జుత్తాడ లో ఉంటున్న విజయ్ కుమార్ కుటుంబసభ్యులు అందరిని అప్పలరాజు హత్యచేశాడు.తను ఆ రాత్రి అక్కడ ఉండకపోవడంతోవిజయ్ కుమార్ అతని పెద్దకుమారుడు ప్రాణాలతో బయటపడ్డారు.చిన్నపిల్లలు అని కూడా చూడకుండా వారిని కూడా అతి కిరాతకంగా నిందితుడు బత్తిన అప్పలరాజు హత్య చేయడం దుర్మార్గమని ఆగ్రహావేశాలు వ్యక్తం చేసారు. అప్పలరాజుపై ఏ కోశానా కూడా జాలి చూపించకుండా ఉరిశిక్ష వేయాలని డిమాండ్ చేశారు.అటు బాధిత కుటుంబ సభ్యులు కూడా నిందితుడిని కఠినంగా శిక్షించాలని కోరారు.

తాజాగా ఈ కేసులో న్యాయమూర్తి కీలకతీర్పు..నాలుగేళ్ల క్రితం నాటి కేసులో ఫోర్త్ అడిషనల్ డిస్టిక్ట్ జడ్జి కీలకతీర్పు ఇచ్చారు.చిన్నపిల్లలను కూడా చూడకుండా వారిని కూడా నిర్దాక్షిణ్యంగా హత్య చేయడం పట్ల నిందితుడు బత్తిన అప్పలరాజు పై కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.ఈ కేసు లో అతనికి ఉరిశిక్ష విధించింది అలాగే 10000 రూపాయల జరిమానా కూడా విధించిందికోర్టు తీర్పుతో బాధిత కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.కొంచెం లేట్ అయిన సరే తమకు న్యాయం జరిగిందని అన్నారు.ఆ ఘటనతో తమ కుటుంబం షాక్ కు గురైందని తెలియజేశారు.ఇప్పటికైనా తమకు న్యాయం జరగడం పట్ల తమ సంతోషం వ్యక్తం చేశారు.

# వదిలి పెట్టేది లేదు

## రాజ్యాధికారంలో వాటా మా హక్కు

- బీసీలకు స్థానిక సంస్థల్లో 42 % రిజర్వేషన్లు పెంచిన తరువాతే ఎన్నికలు జరుపాలి
- బీసీ రిజర్వేషన్లపై అన్ని రాజకీయ పార్టీలు తమ విధాన ప్రకటన చేయాలి
- బీసీ వ్యతిరేకులకు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం సమావేశంలో బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తదితర నేతలు
- హాజరైన 90 బీసీ కుల సంఘాలు 30
- బీసీ సంఘాలు గణాంకాల ఆధారం లేకుండా బీసీ రిజర్వేషన్ల అమలు సాధ్యపడదు : కృష్ణ మోహన్ రావు



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః రాజ్యాధికారంలో వాటా బీసీల హక్కు అని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు పెంచిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృాఎష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 42 శాతం పంచిన తర్వాతనే ఎన్నికలు జరపాలి 90 బిసి కుల సంఘాలు 30 దీసి సంఘాల సమావేశం డిమాండ్ చేసింది. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ అశోక్ హోటల్లో జారిగిన ఈ సమావేశానికి బిసి కమిషన్ మాజీ చైర్మన్ వకులాభరణం కృాఎష్ణ మోహన్ రావు అధ్యక్షతన వహించారు. మాట్లాడుతూ హైకోర్టు తీర్పు ప్రకారం కమిషన్ నివేదికలు, గణాంక ఆధారాలు లేకుండా బీసీ రిజర్వేషన్ల అమలు సాధ్యపడదు. అయినా ప్రభుత్వం ఇప్పటివరకు స్పష్టత చూపలేదు. బిల్లులను రాష్ట్రపతికి పంపినట్లు చెప్పి ఎన్నికల ప్రక్రియను ఆలస్యం చేస్తోంది. ఇది పూర్తిగా బీసీల హక్కులపై ఆటపడే చర్య అన్నారు ఈసమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం, తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలం వెంకటేశ్, తెలంగాణ నాయీబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాల్వాయి శ్రీనివాస్, గొరిగె మల్లేష్ యాదవ్, తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.అనంతయ్య, జిల్లపల్లి అంజి, రామకృాఎష్ణ తదితర బీసీ నేతలు పాల్గొన్నారు. బిసి కుల సంఘాలతో పాటు బీఆర్ఎస్, బీజేపీ తదితర పార్టీలు నాయకులూ కూడా పాల్గున్నారు ఇటీవల హై కోర్ట్ స్థానిక సంస్థల ఎన్నికలకు సెప్టెంబర్ 30 లోగా పూర్తి చేయాలనీ తీర్పు చెప్పింది దీని ప్రకారం వెంటనే చర్యలు తీసుకోవాలని సమావేశం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ఆర్.కృాఎష్ణయ్య మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. 73-74వ రాజ్యాంగ సవరణ చేసినప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-డీ6 ప్రకారం స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు పించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగబద్ధమైన అధికారం ఇచ్చింది. దీని ప్రకారం అసెంబ్లీలో చట్టం చేశారు, దీని ప్రకారం జిఓ తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు. సుప్రీంకోర్టుకు ఎవరైనా వెళ్ళినా బీసీల కేసు గెలిచే అవకాశం యుంది. ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి. అసెంబ్లీలో చట్టం చేశారు. అలాగే సుప్రీంకోర్టు ఈడబ్ల్యూవో కేసులో 50% సిలింగ్ ఎత్తివేసింది. ఇప్పుడు అన్ని కోణాలలో చూస్తే గెలిచే అవకాశం యుంది చట్టపరమైన, న్యాయపరమైన, రాజ్యాంగపరమైన అవరోదాలు లేవు. కావున సుప్రీం కోర్టులో కేసు గెలుస్తుంది. ఒక వేళ కేసు గెలవకపోతే పార్టీ బాధ్యత లోపాలు ప్రజలు కూడా చూసుకుంటారు. ప్రజా ఉద్యమాల ద్వారా రాడో పిడో బి.సి సంఘాలు చూసుకుంటారు. జి.ఓ తీసి ఎన్నికలు జరపాలని డిమాండ్ చేస్తున్నాం. 42 శాతం కు బిసి రిజర్వేషన్ల పెంచే విషయంలో ఇంతవరకు క్లారిటీ ప్రభుత్వం ఇవ్వడం లేదు. ఒక్కొక్కసారి ఒక రకమైన ప్రచారం చేస్తున్నారు. ఒకసారి 42 శాతం రిజర్వేషన్లు పెంచనున్నట్లు ప్రకటిస్తున్నారు. ఇంకోసారి పార్టీ పరంగా 42 శాతం టికెట్లు ఇస్తామని ప్రకటిస్తున్నారు. ఇలా వివాదాస్పదమైన ప్రకటనలు జారీ చేస్తున్నారు. పార్టీ పరంగా టికెట్లు వద్దు ఆ బిక్షం వద్దు హక్కు కావాలి. హక్కు యుంటి అన్నీ పార్టీ టికెట్లు ఇస్తారు. పార్టీ పరంగా ఇస్తే అన్యాయం జరుగుతుంది. ఒక్కక్క పార్టీ ఒక చోట ఇస్తి ఆగ్రా కులాలకు డబ్బుతో బి.సి.లు పోటీ పడలేరు. ముక్తకంఠంతో బీసీలందరూ కోరేది ఒకటి 42 శాతం కు బీసీ రిజర్వేషన్లు పెంచుతూ జీవో జారీ చేయాలి. 42 శాతం రిజర్వేషన్లు పెంచడానికి ప్రభుత్వానికి ఎలాంటి అవరోధాలు లేవు అని అందుకోసం బీసీల రిజర్వేషన్ల పెంచిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని కృాఎష్ణయ్య డిమాండ్ చేశారు.

### తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్ష ఎన్నికలకు

## రంగం సిద్ధం

- బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ చివరి దశకు
- రెండు తెలుగు రాష్ట్రాలకు ఒకేసారి కొత్త అధ్యక్షులు
- తెలంగాణ బీజేపీ అధ్యక్ష ఎన్నికకు నేడు నోటిఫికేషన్
- ఏపీ బీజేపీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభం
- జులై 1 నాటికి కొలిక్కి రానున్న అధ్యక్షుల ఎంపిక
- విజయవాడలో షెడ్యూల్ ప్రకటించిన ఎన్నికల అధికారి




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ వేగవంతమైంది. తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు నూతన అధ్యక్షులను ఎన్నుకునేందుకు పార్టీ అధిష్ఠానం కసరత్తు ముమ్మరం చేసింది. రెండు రాష్ట్రాలకు దాదాపు ఒకే సమయంలో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసి, జులై 1న నూతన సారథులను ప్రకటించేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు పార్టీ వర్గాలు ఎన్నికల షెడ్యూల్ను ప్రకటించాయి. తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. సోమవారం (జూన్ 30) అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. అనంతరం జులై 1వ తేదీన ఎన్నికల ప్రక్రియను నిర్వహిస్తారు.

**ఏపీలోనూ మొదలైన ప్రక్రియ :** ఆంధ్రప్రదేశ్లోనూ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. కేవలం మూడు రోజుల్లోనే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని పార్టీ అధిష్ఠానం ఆదేశించింది. ఈ వివరాలను పార్టీ రాష్ట్ర ఎన్నికల అధికారి, రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణ విజయవాడలో మీడియా సమావేశంలో వెల్లడించారు. జూన్ 30న నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, అదే రోజు సాయంత్రంలోపు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుందని తెలిపారు. జులై 1వ తేదీ నాటికి పార్టీ నూతన అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియ పూర్తవుతుందని ఆయన స్పష్టం చేశారు.

suryachitramagazine@gmail.com



## 40 రోజుల ఎక్స్‌టెన్సివ్ షెడ్యూల్‌లో 'ది పారడైజ్'



నేచురల్ స్టార్ నాని తన ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'ది పారడైజ్'లో అడుగుపెట్టారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఎస్ఎల్‌వి సినిమాస్ సుధాకర్ చెరుకూరి ఈ మోస్ట్ ఎవైటెడ్ మూవీని భారీగా నిర్మిస్తున్నారు. దసరా బ్లాక్ బస్టర్ తర్వాత నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రం కోసం మరోసారి చేతులు కలిశారు. జూన్ 21న షూటింగ్ ప్రారంభమైంది. నాని ఈరోజు సెట్స్‌లో అడుగుపెట్టారు. వారం పాటు సాగిన కీలకమైన చైల్డ్ వుడ్ సన్నివేశాల షూటింగ్ తో సినిమా జర్నీ ప్రారంభమైంది. ఇప్పుడు నాని ఎంట్రీ ఇచ్చారు. "ధగడ్ ఆగయా!" అంటూ అమెజింగ్ అనౌన్స్‌మెంట్‌తో లుక్ రిలీజ్ చేశారు. బరువైన బార్బెల్ వెయిట్స్‌పై నాని కాలు మాత్రమే కనిపించే పోస్టర్‌లో 'ఈసారి నాని మరింత ఫెరోషియస్ వస్తున్నాడు'అనే క్యాప్షన్ ఆకట్టుకుంది. ఈ 40 రోజుల హైదరాబాద్ షెడ్యూల్‌లో ప్రధాన తారాగణంతో కూడిన పవర్‌ఫుల్ సన్నివేశాలు షూట్ చేయనున్నారు. ప్రత్యేకంగా డిజైన్ చేసిన గ్రాండ్ సెట్స్‌లో షూటింగ్ జరగనుంది. 'దసరా' సినిమా పాన్ ఇండియా అదరగొట్టింది. 'ది పారడైజ్' గ్లోబల్ లెవెల్‌కు వెళ్లబోతోంది. ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ 8 భాషలలో విడుదల కానుంది. టైటిల్ పోస్టర్, గ్లింప్స్‌తో సినిమాపై అంచనాలు పెరిగాయి. ముఖ్యంగా గ్లింప్స్‌లో ఉన్న పవర్‌ఫుల్ డైలాగ్, విజువల్స్, రాక్‌స్టార్ అనిరుధ్ రవిచంద్రన్ మ్యూజిక్, నాని స్ట్రాంగ్ ఎంట్రీ... ఇవన్నీ సినిమా పై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి.

## AIR ఆల్ ఇండియా ర్యాంకర్స్ కోసం ఈగర్ గా వెయిట్ చేస్తున్నాను: హీరో సుహాస్

సందీప్ రాజ్ షో రన్నర్‌గా హర్ష రోషన్, భాను, జయతీర్థ ప్రధాన పాత్రల్లో జోసెఫ్ క్లింటన్ దర్శకత్వం వహించిన వెబ్ సిరిస్ AIR: ఆల్ ఇండియా ర్యాంకర్స్. జూలై 3 నుంచి సిరీస్ ఈటీవి విన్ లో స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. హీరోలు శివాజీ, సుహాస్ ట్రైలర్



లాంచ్ ఈవెంట్ కు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో శివాజీ మాట్లాడుతూ...చదువు అనేది చాలా అవసరం. ఆల్ ఇండియా ర్యాంకర్స్.. ఈ టైటిల్ వినగానే ఈటీవీలో #90కి మించి మరో పెద్ద బ్లాక్ బస్టర్ సిరీస్ రాబోతుందని నాకు అనిపించింది. ఎందుకంటే ప్రతి ఒక్కరూ దీనికి కనెక్ట్ అవుతారు. చదువు అనేది నేచరల్ గా చదవాలి. కేవలం ర్యాంక్స్ కోసం చదవడం అనేది ఒక రకమైన హింస. ఈ సిరీస్ అలాంటి తల్లిదండ్రులకి ఒక గుణపాఠం కావాలి. ఈటీవీ సమాజం పట్ల చాలా బాధ్యతగా ఉంటుంది. రామోజీరావు తెలుగు జాతిలో పుట్టిన ఆణిముత్యం. వారి సంస్థ నుంచి వచ్చిన కథల్లో చాలా గొప్ప సందేశం ఉంటుంది. తెలుగులో మాట్లాడితే తెలుగు నటుడుకి ఆ కిక్కు వేరు. అందుకే అందరూ కూడా తెలుగులో స్క్రిప్ట్ రాసుకోవాలని కోరుకుంటున్నాను. తెలుగులో ఉండే మాధుర్యం వేరు. సినిమా అనేది ఎమోషన్. అది మాతృభాషలో రాసినప్పుడు ఇంకా అద్భుతంగా పండుతుంది. ఈటీవీ విన్ కొత్తరకంగా కథల్ని చెప్పాలని ప్రయత్నం చేస్తుంది. ఇది కూడా చాలా పెద్ద బ్లాక్ బస్టర్ అవుతుంది. అందరికీ థాంక్యు'అన్నారు, హీరో సుహాష్ మాట్లాడుతూ... అందరికి నమస్కారం. ఇందులో పని చేసిన రోషన్ భాను .. మిషన్ ఇంపాజిబుల్ నుంచి తెలుసు. చాలా మంచి యాక్టర్స్. ఈ సిరీస్ కి చాలా అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చాడు సంజిత్. డిఓపి వర్క్ కూడా చాలా బాగుంది. డైరెక్టర్ జోసెఫ్ కి ఆల్ ది బెస్ట్. ఇందులో పనిచేసిన అందరికీ కంగ్రాచ్యులేషన్స్. ఈటీవీ నుంచి అద్భుతమైన కంటెంట్స్ వస్తున్నాయి.ఈ సిరీస్ కోసం నేను ఎంతో ఈగర్ గా ఎదురు చూస్తున్నాను. అందరికీ థాంక్యూ'అన్నారు.



# మహేష్ సినిమాలో ప్రత్యేక నృత్యం



ఇండియాస్ మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్‌గా ఎస్. ఎస్. ఎంబీ 29 పట్టాలెక్కిన సంగతి తెలిసిందే. ఇప్పటికే కొద్ది భాగం షూటింగ్ పూర్తి చేసుకుంది. దీనిలో భాగంగా హైదరాబాద్, ఒడిశా ప్రాంతాల్లో కీలక షెడ్యూల్స్ పూర్తి చేసారు. ఇందులో మహేష్, పృధ్వీరాజ్ సుకుమార్, ప్రియాంక చోప్రా సహప్రధాన తారాగణపైం కీలక సన్నివేశాలు చిత్రీకరించారు. ప్రత్యేకంగా రెండవ షెడ్యూల్ చాలా రోజుల పాటు ఒడిశా హిల్స్ పై జరిగిన సంగతి తెలిసిందే. ఇక్కడ నుంచే మహేష్ లుక్ సహా కొన్ని సన్నివేశాలు లీకింగ్ జరిగింది. తాజాగా ఈసినిమా గురించి మరో ఇంట్రెస్టింగ్ విషయం తెలిసింది. ఈ సినిమా కోసం ప్రియాంక చోప్రా ప్రత్యేకంగా మయూర్ భంజ్ ఛౌ అనే నృత్యాన్ని నేర్చుకుంది. ఈ నృత్యంలో ప్రసిద్ధి చెందిన ఒడిశా కళాకారుడు విక్కీ భర్తయ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుంది పీసీ. ఈ సందర్భంగా పీసీ తో ఉన్న అనుబంధాన్ని భర్తయా గుర్తు చేసుకున్నాడు. 'ప్రియాంక చోప్రాతో పనిచేయడం నిజంగా గొప్ప అనుభవం. ఆమె ఎంతో తెలివైంది. చాలా సరదాగా ఉంటుంది. తాను పెద్ద హీరోయిన్ అన్న భావన ఎక్కడా చూపించరు. డాన్సు రిహార్సల్స్ సమయంలో ఆమె లో ఎనర్జీ స్ఫూర్తిదాయం. ఈ ప్రయాణంలో నేను భాగమవ్వడం సంతోషంగా భావిస్తున్నా అన్నారు. మయూరు భం ఛౌ అన్నది ఒడిశా రాష్ట్రంలో ప్రత్యేకమైన కళ. ఇందులో మూడు విభిన్న శైలిలు ఉంటాయి. ఇది మయూరు భౌంజ్ చౌ జిల్లాలో ప్రసిద్ధి చెందింది. ఇదొక సెమీ క్లాసికల్ నృత్య రూపం. ఇతర నృత్యాల కంటే భిన్నంగా ఉంటుంది.

## శ్రీయ హొయలు



సినిమా రంగంలో తన నటనతో ఎంతగానో మెప్పించిన శ్రియా శరణ్... ఇప్పుడు ఫ్యాషన్ రంగంలోనూ అదరగొడుతోంది. ఇటీవల ప్రముఖ డిజైనర్ లేబుల్ కోసం ఆమె చేసిన ఫోటోషూట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. మాలిబులో గార్డెన్ ఆఫ్ ఈడెన్ కలెక్షన్‌కి చెందిన ప్యాస్టెల్ బ్లూ కలర్ లెహంగా లుక్‌లో ఆమె ఎటువంటి సందేహాలకూ తావు లేకుండా గ్లామర్‌కు కొత్త నిర్వచనం ఇచ్చింది. మృదువైన రంగులు, ఆకర్షించే డిజైన్, శ్రియా నడుమున మెరిసే ఆ హావభావాలు... అన్నీ కలగలిపి ఈ లుక్‌ను అద్భుతంగా మార్చేశాయి. ఈ లుక్‌లో కనిపించిన శ్రియా లెహంగా లైట్ బ్లూ షేడ్స్‌తో నాజూకుగా ఉంది. మెరుస్తున్న బ్లౌజు డిజైన్, మ్యాచ్ అయిన స్కర్ట్‌పై ఉన్న నాజూకు పువ్వుల ఎంబ్రాయిడరీ... ఆమెను ఒక ఫెయిరీటేల్ ప్రిన్సెస్‌లా చూపించింది. ఈ ఫోటోల్లో ఆమె వేసుకున్న జుమ్కాలు, మృదువైన హెయిర్‌స్టైల్ మరింత అందాన్ని జోడించాయి. సోషల్ మీడియాలో ఈ లుక్‌కి అభిమానుల నుంచి మంచి స్పందన వస్తోంది. శ్రియా శరణ్ కెరీర్ విషయానికి వస్తే, ఆమె దక్షిణాది సినీ ఇండస్ట్రీలోనే కాదు, బాలీవుడ్‌లోను తన ప్రత్యేకతను చాటుకుంది. 'శివాజీ'లో రజనీకాంత్‌కు జోడిగా, 'గౌతమిపుత్ర శాతకర్ణి'లో బాలకృష్ణ సరసన, అలాగే హిందీలో 'దృశ్యం' సిరీస్‌లో అజయ్ దేవగన్‌కి భార్యగా ఆకట్టుకున్నారు. ఇటీవలి కాలంలోనూ ఆమె 'RRR' వంటి పాన్ ఇండియా ప్రాజెక్టుల్లోనూ కనిపిస్తూ, స్టార్డమ్‌ను కొనసాగిస్తూ వస్తోంది. తన కెరీర్‌కి తిరుగులేని గుర్తింపు తెచ్చుకున్నా కూడా, శ్రియా సోషల్ మీడియాలో ఎంతో యాక్టివ్‌గా ఉండి... ప్రతి లుక్‌తోనూ ట్రెండ్ సెట్ చేస్తోంది. ఆమె గ్లామర్‌ను చూస్తే వయస్సు కేవలం ఒక నెంబర్ అనిపిస్తుంది. ఈ ఫోటోషూట్‌లోనూ ఆమె కామ్‌బినేషన్ ఫియర్‌లెస్ ఫ్యాషన్‌ను స్పష్టంగా చూపించింది. ప్రస్తుతం శ్రియా కొన్ని తమిళ, హిందీ సినిమాల్లో నటిస్తోంది. మరోవైపు యాడ్స్, ఫ్యాషన్ ఫోటోషూట్‌లతోనూ బిజీగా ఉంది.

## సందీప్ రెడ్డి వంగా లాంచ్ చేసిన 'జిగ్రీస్' ఫస్ట్ లుక్

కృష్ణ బురుగుల, ధీరజ్ అథేర్య, మణి వక్కా, రామ్ నితిన్ ప్రధాన పాత్రల్లో మౌంట్ మెరు పిక్చర్స్ ఓ యూత్‌ఫుల్ క్రేజీ ఎంటర్‌టైనర్‌ని నిర్మిస్తోంది. హరిష్ రెడ్డి ఉప్పుల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి కృష్ణ వోడపల్లి నిర్మాత. ఈ చిత్రానికి "జిగ్రీస్" అనే క్రేజీ టైటిల్ ఖరారు చేశారు. సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా జిగ్రీస్ టైటిల్, ఫస్ట్ లుక్‌ని లాంచ్ చేసి టీంకి ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో ఒక వింటేజ్ మారుతీ 800 కారు పక్కన నిలబడ్డ నలుగురు ఫ్రెండ్స్‌ని పై నుంచి చూపించడం ఇంట్రస్టింగ్‌గా ఉంది. బోల్డ్ ఆరెంజ్ బ్యాక్‌డ్రాప్, గ్రిట్టీ టైటిల్ టైపోగ్రఫీ... సినిమా ఎంత అడ్వెంచరస్‌గా ఉండబోతోందో తెలియజేస్తోంది. ఈ ఫస్ట్ లుక్, టైటిల్ సోషల్ మీడియాలో మంచి బజ్ క్రియేట్ చేసింది. జిగ్రీస్ చైల్డ్‌హుడ్ ఫ్రెండ్షిప్, నాస్టాల్జియా, క్రేజీ అడ్వెంచర్స్, హిలేరియస్ రోడ్ ట్రిప్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోంది. ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. ఈశ్వరాదిత్య డీవోపీ, కమ్రాన్ మ్యూజిక్, చాణక్య రెడ్డి ఎడిటర్. త్వరలోనే సినిమాకి సంబంధించిన మరిన్ని వివరాలు మేకర్స్ తెలియజేస్తారు.

## 3BHK హార్ట్ టచ్చింగ్ ట్రైలర్ లాంచ్



హీరో సిద్ధార్థ్ 40వ మూవీ '3 %దీఽఖ%'. శ్రీ గణేష్ దర్శకత్వం వహించారు. పోస్టర్లు, టీజర్లు, పాటలతో సినిమా మంచి బజ్ క్రియేట్ చేసింది. ప్రముఖ నటుడు శరత్ కుమార్ కీలక పాత్ర పోషిస్తుండగా, దేవయాని, యోగి బాబు, మీతా రఘునాథ్, చైత్ర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. శాంతి టాకీస్ బ్యానర్‌పై అరుణ్ విశ్వ నిర్మించిన ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్ విడుదలైంది. ఇల్లు సొంతం చేసుకోవాలనే జీవితకాల కల కలిగిన మధ్యతరగతి కుటుంబ భావోద్వేగ ప్రయాణంలో ఈ ట్రైలర్ మనసుని హత్తుకుంది. జీవితంలో వైఫల్యాలు, నిరాశలను ఎదుర్కొన్న తండ్రి, కుటుంబం ఆకాంక్షలను నెరవేర్చడానికి తన కొడుకుపై తన ఆశలన్నింటినీ ఉంచుతాడు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో హీరో సిద్ధార్థ్ మాట్లాడుతూ... 3 బీహెచ్‌కే మూవీ ఫ్యామిలీని మీకు పరిచయం చేయాలి. అరుణ్ విశ్వా ఎక్సైటింగ్ ప్రొడ్యూసర్. ఈ సినిమా ఒక రియల్ లైఫ్ నుంచి వచ్చిన కథ. ఈ సినిమా చూసిన తర్వాత వెంటనే మా నాన్నని గట్టిగా హగ్ చేసుకోవాలని అనిపించింది. తండ్రి కొడుకుల రిలేషన్షిప్ ని బొమ్మరిల్లు సినిమాల్లో చూశారు. ఆ సినిమా నాకు చాలా నేర్పించింది. అలాంటి సినిమా తర్వాత మళ్ళీ తండ్రి కొడుకుల రిలేషన్షిప్ 3 బీహెచ్‌కే లో చూస్తారు. ఈ సినిమా చూసినప్పుడు నాకు ఎలాంటి అనుభూతి కలిగిందో మీకు కూడా ఆ అనుభూతి కలుగుతుందని భావిస్తున్నాను. మీ ఫ్యామిలీని తీసుకుని థియేటర్స్ కి వెళ్ళండి. వాళ్ళని హగ్ చేసుకోవడానికి మీ పక్కనే ఉంటారు. శ్రీ గణేష్ ఎక్స్‌ట్రార్డినరీ రైటర్ డైరెక్టర్. తను ఈ కథ చెప్పినప్పుడే చాలా ఎమోషనల్ గా అనిపించింది. సొంత ఇల్లు అందరి కల. నేను కూడా చిన్నప్పుడు మా సొంతిల్లు కోసం ఎదురు చూశాను. మనందరం అలాంటి మిడిల్ క్లాస్ ఫ్యామిలీస్ నుంచే వచ్చాము. ఈ సినిమాలో మెయిన్ క్యారెక్టర్ ఇల్లు. అందులో మెయిన్ క్యారెక్టర్స్ శరత్ కుమార్ గారు దేవయాని గారు. వాళ్లు ఈ సినిమాలో నటించడం మర్చిపోలేని అదృష్టం. ఇది నా 40వ సినిమా. అలాంటి సినిమాలో ఇంత మంచి యాక్టర్స్ ఉండటం నా అదృష్టం. నా వాల్యూని తెలుగు ప్రేక్షకులే మొదటి చూశారు. ఎప్పుడు కూడా వారే గొప్ప ప్రేమని చూపించా.రు అది ఎప్పటికి మారదు. మారకూడదు. ఇది ఒక బ్యూటిఫుల్ ఫ్యామిలీ స్టోరీ. సినిమాని రిలీజ్ చేస్తున్న మైత్రి డిస్ట్రిబ్యూషన్ వారికి ధన్యవాదాలు. జూలై 4న తప్పకుండా మీరందరూ ఆ ఎమోషన్ ని ఎక్స్‌పీరియన్స్ చేస్తారు. మీ అందరి ప్రేమకి థాంక్యూ'అన్నారు.

## 'విరాటపాలెం' విజయమే అన్నింటికీ సమాధానం




తెలుగులో విజయవంతమైన ఒరిజినల్ షోలు, చిత్రాలతో ఆకట్టుకునే జీ5 ఇప్పుడు 'విరాటపాలెం: పీసీ మీనా రిపోర్టింగ్' అనే ఇంట్రెస్టింగ్ సిరీస్‌తో అలరిస్తోంది. సోషల్ మీడియా సెన్సేషన్ అభిజ్ఞ వూతలూరు ప్రధాన పాత్రలో నటించిన 'విరాటపాలెం: పీసీ మీనా రిపోర్టింగ్' సిరీస్‌కు పోలూరు కృష్ణ దర్శకత్వం వహించారు. సౌత్ ఇండియన్ స్క్రీన్స్ బ్యానర్‌పై కె.వ. శ్రీరామ్ ఈ సిరీస్‌ను నిర్మించారు. ఈ సిరీస్ జూన్ 27 నుంచి జీ5లో టాప్ ప్లేస్‌లో ట్రెండ్ అవుతోంది. ఈ క్రమంలో టీం సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో..నిర్మాత శ్రీరామ్ మాట్లాడుతూ .. "రెక్కీ'తో మేం సక్సెస్ సాధించాం. రెక్కీతోనే నేను వెబ్ సిరీస్‌లు నిర్మించడం ప్రారంభించాను. నాకు జీ5లో ఇంత మంచి అవకాశం ఇచ్చిన అను మేడంకు థాంక్స్. ఆమె ఇచ్చిన సహకారంతోనే ఇవన్నీ చేయగలుగుతున్నాం. 'రెక్కీ' తరువాత ఎన్నో కథలు వింటే 'విరాటపాలెం' పాయింట్ నన్ను హంట్ చేసింది. 'రెక్కీ' చాలా కొత్తగా ఉంటుందని, అందరికీ నచ్చుతుందని ప్రమోషన్స్‌లో చెప్పాం. ఇప్పుడే అదే జరుగుతోంది. 'విరాటపాలెం'ను ఆదరిస్తున్న ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మేం ఇక్కడ ఎవ్వరి గురించి మాట్లాడటానికి రాలేదు. మా మాటలే కంటే మా విజయమే అన్నింటికీ సమాధానం చెబుతుంది' అని అన్నారు. కథా రచయిత్రి దివ్య తేజస్వీ మాట్లాడుతూ .. "విరాటపాలెం' సిరీస్‌ను ఇంత పెద్ద సక్సెస్ చేసిన ఆడియెన్స్‌కు థాంక్స్. విక్రమ్ చెప్పినట్టుగా మాకు అనురాధ మేడం, దేశ్ రాజ్ గారు వెన్నంటే నిలిచారు. జీ5 నాకు ఇంత మంచి ఫ్లాట్ ఫాంను ఇచ్చింది. మా మీద లేనిపోని ఆరోపణలు చేయకండి. కాపీ రైట్ చట్టం మాకు తెలుసు. కొత్త పాయింట్ చెప్పాలనే ఆరాటం మాకు ఉంటుంది. పోలీస్ కథలు కొన్ని వందలు ఉంటాయి.. ఊర్లో జరిగే కథలు ఎన్నో ఉంటాయి. ఓ వ్యక్తి తొందరపడి ఉంటుంది.. కానీ ఎంతో పేరున్న సంస్థ ఆలోచించి మాట్లాడితే బాగుండేది. మేం దీనిపై మాట్లాడాలని అనుకోవడం లేదు. మా విజయమే అన్నింటికీ సమాధానాలు చెబుతుంది. మా సిరీస్‌కు, వాళ్ల సిరీస్‌కు ఒక్క సీన్ కూడా కామన్‌గా ఉండదు. ఇలాంటి ఆరోపణలు నా మీద వచ్చినప్పుడు చాలా బాధపడ్డాను. ఏదైనా సరే నేను చిరునవ్వుతోనే ఎదుర్కొంటాను' అని అన్నారు.

## "పవర్" మూవీ ప్రారంభం



టాలీవుడ్ స్క్రీన్ పైకి యంగ్ అండ్ డైనమిక్ హీరో రాబోతున్నాడు. సాయికృష్ణ హీరోగా, దర్శకుడు వెంకటరమణ పసుపులేటి రూపొందిస్తున్న మూవీ "పవర్". ఈ మూవీ తాజాగా ఘనంగా ప్రారంభమైంది. "నాది పొగరు కాదురా... నా జాతికి ఈ దేవుడు ఇచ్చిన పవర్..." అనే పవర్‌ఫుల్ డైలాగ్‌తో సాయికృష్ణ సినీ ఎంట్రీ ఇచ్చారు. మంగళగిరి పరిధిలోని ఆత్మకూరులో వంగవీటి రంగా విగ్రహం వద్ద ముహూర్తం షాట్‌తో చిత్రీకరణ ప్రారంభమైంది. ప్రారంభోత్సవంలో సాయికృష్ణ పర్సనాలిటీ, అభినయం అతిథులను ఆకట్టుకుని ప్రశంసలు అందుకున్నాయి. ఈ చిత్రంలో అరుణ్ విజయ్, సుజన, భాగ్యశ్రీ, ప్రజ్ఞ, ప్రియతో పాటు సీనియర్ నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044